VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

906818

సంపుటి 24 సంచిక 241 | విజయవాడ 9—12—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సోయుజ్ భూమికి రాక

మాస్కో, డిసెంబరు 8

అంతరిక్షంలో ఆరు రోజులపాటు విజయవంతంగా పరిశోధనలు జరిపి ఇద్దరు వ్యోమగాములతో పోవియట్ ప్రయోగించిన సోయుజ్ - 16 నేడు భూమికి చేరుకున్నది.

ఇవీలోకం

"నీకు మరీ లోకంపోకడ తెలియదయ్యా! కోర్టుకెళ్లకుండా చేసినా. అడ్వయిజరీ బోర్డు సిఫారసుతో విడుదలయ్యా."

విధ్వంస శక్తులపట్ల అప్రమత్తత : పధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 8

విధ్వంస శక్తుల ప్రాబల్యం నానాటికి పెరిగిపోతున్నదని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ ఆందోళన వ్యక్తం చేశారు.

యువ పారిశ్రామికవేత్తల సదస్సును ప్రారంభిస్తూ ఆమె పై విషయంపట్ల ఆందోళన వెల్లడించారు.

కాంగ్రెస్ పత్యవేక్షిస్తున్న "వర్గ సహకార" సిద్ధాంతాన్ని సవాలు చేసే ఘర్షణ దేశంలో ఉత్పన్నమవుతున్నదని "కాంగ్రెస్ పార్టీ, దాని లక్ష్యాలు బలహీనమైపోతే వర్గ సంఘర్షణ, ఉద్రిక్తత పెరిగిపోయి మనం అంతర్జాతీయ కుట్రలకు బలైపోయే ప్రమాదం" ఉన్నదని ఆమె అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ భూస్వాములు, బడాపెట్టుబడిదార్ల పార్టీగా చిత్రింపబడుతున్నదనీ అయితే ఎన్నికలను గణనీయంగా పరిశీలించి నట్లయితే భూస్వాములు, బడాపెట్టుబడిదార్లు కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టమవుతుందని శ్రీమతి గాంధీ అన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాలకు, ప్రజానీకంలోని అన్ని వెళ్లలకూ కాంగ్రెస్‌పార్టీ చెందుతుందని అసలు దాని బలం అంతా అందులోనే వున్నదని ఆమె చెప్పుకున్నారు

పేద ప్రజానీకంనుంచి కూడా తమ పార్టీ బలాన్ని కూడగట్టుకుంటున్నదన్నారు.

వర్గపోరాటాలకు కాంగ్రెస్‌కు చుక్కెదురు

వర్గసంఘర్షణలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందనీ, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూలు వర్గపోరాట సిద్ధాంతాలను వ్యతిరేకించారనీ ఆమె స్పష్టంగా చెప్పారు

అన్ని జీవనరంగాల్లోనూ విరాదంధరత అవసరమన్నారు.

యువ పారిశ్రామిక వేత్తల సమస్యలను ప్రస్తావిస్తూ ఈ సదస్సులో పరవతి ఆంక్షలను రోలగించడం సాధ్యం కాదన్నారు.

చిన్న పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహమిచ్చే విధానాన్ని ప్రభుత్వం విడనాడదన్నారు.

నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ శిబిరం

హైదరాబాద్, డిసెంబరు 8

శిక్షణా శిబిరాలకు సంబంధించిన ఏ. ఐ. సి. సి. సబ్‌కమిటీ నిన్న యిక్కడ సమావేశమై నాగార్జునసాగర్‌లో రాష్ట్రీయాపిత రాజకీయ శిబిరాన్ని నిర్వహించాలని ఇందుకు తగిన ఏర్పాట్లను తుదిరూపు మివ్వాలని నిర్ణయించింది

ఆహ్వానితులను మాత్రమే ఈశిబిరంలోకి అనుమతించాలని నిర్ణయించింది. ఈ శిబిరంలో పర్యించే అంశాలనుకూడా నిర్ణయించింది,

ఇటీవల నరోరాలో ఎ. ఐ. సి. సి. నిర్వహించిన శిబిరంలాగే రాష్ట్రీ శిబిరం కూడా నిర్వహించబడుతుంది.

వచ్చే జనవరి 11 వ తేదీ తరువాత మూడు రోజులపాటు డి. సి. సి. శిబిరాలు కూడా నిర్వహించాలని సబ్‌కమిటీ నిర్ణయించింది.

నాగార్జునసాగర్‌లో జరుగనున్న రాష్ట్రీ శిబిరం ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎ. ఐ. సి. సి పరిశీలకులు శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ (యం. పి.) ఇక్కడకు వచ్చారు. సబ్‌కమిటీ సమావేశంలోకూడా ఆయన పాల్గొన్నారు.

ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీహాయగ్రీవాచారి, అర్జున్‌సింగ్ కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య, ఆహ్వానసంఘ అధ్యక్షులు ఎక్సైజ్ మంత్రి శ్రీ పి. పుచుపోత్తమరెడ్డి, శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్‌లు ఈ నెల 6 వ తేదీ నాగార్జునసాగర్‌ను సందర్శించి శిబిర స్థలం, వసతి తదితర ఏర్పాట్లకు తుదిరూపు మిచ్చారు.

సబ్ కమిటీ సమావేశానికి శ్రీయుతులు వెంకట నారాయణ, వి. బి. రాజు, పి. వి. నరసింహారావు, జె. చొక్కారావు పి. రంగారెడ్డి, పి. పుచుపోత్తమరెడ్డి; హాయగ్రీవాచారి, కొండాలక్ష్మణ్ బాపూజి టి. వెంకట్రామయ్య తదితరులు హాజరయ్యారు

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ద్వివేది మృతి

బొంబాయి, డిసెంబర్ 8

సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్.ఎస్. ద్వివేది నేడిక్కడ కాన్సర్ వ్యాధితో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు.

శ్రీ ద్వివేదికి భార్య, ముగ్గురుకుమార్తెలు, ఒక కుమార్తె ఉన్నారు.

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్ ఎమ్ కాంటావాలా, ఇతర న్యాయవాదులు ఆస్పత్రికి వెళ్ళి తమ సంతాపం ప్రకటించారు.

"నటరాజ విగ్రహం కొనుగోలు చట్టబద్ధమే" సైమన్ వాదన

లాస్ ఏంజెల్స్, డిసెంబరు 8

భారతదేశానికి చెందిన నటరాజ విగ్రహాన్ని తాను చట్టబద్ధంగానే కొన్నట్లు చారిత్రక ఆధారాలు చూపగలనని అమెరికాకు చెందిన కోటీశ్వరుడు, పెద్దబిడియాలవాడ్ సైమన్ నేడిక్కడ అన్నారు.

తనపై భారతదేశం 10 లక్షలకు సూట్ వేసిన విషయాన్ని విలేకరులు తన దృష్టికి తీసుకురాగా ఆయన పై విధంగా అన్నారు.

"భారతదేశం అవిగ్రహాన్ని తిరిగి పొందవచ్చు అందుకే ఇలా బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా వాళ్ళు దాన్ని చేజిక్కించుకోవాలన్నది మాత్రం వాస్తవం" అని ఆయన అన్నారు.

కాగా తన వద్ద ఒకటికి పదిసార్లు అలోచించి సంప్రదించినట్లు అరిపాకనే తాను విగ్రహాన్ని కొన్నానన్నారు

వార్డన్ సైమన్ యిప్పటికి 8 కోట్ల డాలర్ల విలువగల కళాఖండాలను సేకరించారు.

సోవియట్ - అమెరికా ఒప్పందం తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు

—హెన్రీ కిసింగర్

వాషింగ్టన్, డిసెంబరు 8

అణ్వాయుధాల పరిమితిపై సోవియట్‌తో చేసుకున్న ఒప్పందాన్ని అమెరికా పార్లమెంటు అంగీకరించని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఏర్పడగలవని అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ నిన్నయిక్కడ ప్రకటించారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్, అమెరికా అధ్యక్షులు గెరాల్డ్ ఫోర్డులమధ్య వాడివేడిగా జరిగిన శిఖరాగ్ర చర్చల్లో అయుధాల పరిమితిపై గణనీయమైన పురోగతి సాధించ బడిందన్నారు.

మారిన ఒప్పందాన్ని పార్లమెంట్ తిరస్కరించిన పక్షంలో సమాన్యాపట్ల అమెరికా దాగ్రహాలపై సోవియట్‌కు తీవ్రమైన అనుమానాలు ఏర్పడగలవని అన్నారు.

అయుధాల పరిమితిపై జరిగిన అంగీకారం అయుధపోటీకి స్వస్తిచెపుతుందనీ, వ్యూహరీత్యా పరిమితిని తగ్గించనందువల్ల మాత్రం స్వల్పంగానే వుంటుందన్నారు,

ఒంటరిగా ప్రపంచ పర్యటన

లేహోరాన్, ఇటలీ డిసెంబరు 8

ఇటలీకి చెందిన 33 సంవత్సరాల ఆంధ్రాగియా ఫోగర్ ఒంటరిగా ప్రపంచ పర్యటనను పూర్తిచేసుకుని యిక్కడకు చేరుకున్నారు

12 మీటర్ల పొడవుగల చిన్న పడవలో 402 రోజులపాటు సముద్ర పర్యటనచేశారు. ఆయన మొత్తం 57 వేల మీటర్లు ప్రయాణం చేశారు. 1973 నవంబరు ఒకటవ తేదీన ఆయన తమ పర్యటనను ప్రారంభించారు.

విజయవాడలో లక్ష రూపాయల బియ్యం స్వాధీనం

విజయవాడ, డిసెంబరు 8

విజయవాడలోని రెండు బియ్యం షావులపై విహార శాఖ అధికారులు దాడిచేసి లక్ష రూపాయల విలువ చేసే 484 క్వింటాళ్ళ బియ్యాన్ని పట్టుకున్నారు.

ఈసందర్భంగా లెక్కలుతనంబంధించిన అనేక అవకతవకలు అరోపణలపై కోట శ్రీరాములు, శ్రీ సోము మల్లికార్జునరావులను అరెస్టు చేశారు.

భారత్‌ను పట్టిపీడిస్తున్న 740 బహుళజాతీయకార్పొరేషన్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

బహుళ జాతీయ కార్పొరేషన్లు ప్రాంచీలుగానూ లేక వాటి అనుబంధ సంస్థలుగా కానీ మొత్తం 740 విదేశ కంపెనీలు భారత దేశంలో పనిచేస్తున్నాయి.

అందులో 538 విదేశాల్లోని కంపెనీల ప్రాంచీలుగానూ మిగతాని భారత కంపెనీల్లో మెజారిటీ షేర్‌హోల్డింగ్‌గానూ, పని చేస్తున్నాయని యిటీవల జరిపిన సర్వేలో వెల్లడైంది.

విదేశ కంపెనీల ప్రాంచీలుగా పని చేసే సంస్థలు కంపెనీల చటం (1956) 591 సెక్షన్ మేరకు యిక్కడ రిజిస్టర్ కావల్సివుంటాయి. వీటిపై విదేశ కంపెనీలదే పూర్తి యాజమాన్యం.

ఇక్కడి కంపెనీలలో మెజారిటీ ప్రాతినిధ్యం కలిగిన సంస్థల్లో ఎక్కువ భాగం బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, కెనడా, ఇటలీ స్వీడన్, జపాన్‌లకు చెందినవే.

వీటిలో బ్రిటన్‌ది ప్రథమ స్థానం, అమెరికాది ద్వితీయ స్థానం.

బ్రిటన్‌కు చెందిన 140 అనుబంధ కంపెనీలు యిక్కడ పనిచేస్తున్నాయి. పోతే అమెరికాకు చెందిన 28 ప్రాంచీ కంపెనీలు యిక్కడ పనిచేస్తున్నాయి. ఈ 28 కంపెనీలపై వాటి తాలూకు మాతృ కంపెనీదే పూర్తి యాజమాన్య హక్కు.

ప్రాంచి కంపెనీల్లోకాక పై దేశాలన్నీ తమని యిక్కడ తమ అనుబంధ కంపెనీలలో రు. 180 78 కోట్ల పెట్టుబడులు పెట్టి కూచున్నాయి.

ఇందులో బ్రిటన్ రు. 119 96 కోట్ల పెట్టుబడి పెట్టింది. బ్రిటన్‌కు చెందిన 56 కంపెనీలలో భారత ప్రభుత్వానికి కాని, భారతీయ పెట్టుబడిదారులకు కాని నయాపైసాకూడా వాటాలేదు. వాటిపై పూర్తి యాజమాన్యం వారిదే.

అలా భారత కంపెనీల్లో కూడా బ్రిటన్‌కు చెందిన కంపెనీలు రు. 23 49 కోట్ల మేరకు పెట్టుబడులు పెట్టాయి.

భారత ప్రభుత్వానికి కాని, పెట్టుబడిదారులకు కాని నయాపైసా కూడా వాటాలేని కంపెనీలు అమెరికాకు చెందినవి కూడ 11 ఉన్నాయి. ఈ 11 కంపెనీలు అమెరికా అనుబంధ కంపెనీలుగా పనిచేస్తున్నాయి.

పోతే భారత కంపెనీల్లో పశ్చిమ జర్మనీ రు. 456లక్షల పెట్టుబడిపెట్టింది అలాగే కెనడాకు చెందిన ఒక కంపెనీ యిక్కడి కంపెనీలో రు. 1172 లక్షల పెట్టుబడి పెట్టింది. 3 భారత కంపెనీల్లో స్వీడన్ కంపెనీలు పెట్టుబడులుపెట్టాయి

స్విట్జర్లాండ్‌కు చెందిన వివిధ కంపెనీలు యిక్కడి కంపెనీల్లో దాదాపు 735 లక్షలు పెట్టుబడులు పెట్టాయి.

వీటికితోడు అదేశానికి చెందిన 11 అనుబంధ కంపెనీలు యిక్కడ పని చేస్తున్నాయి

హిందూమహాసముద్రంలో నౌకాస్థావరాలపట్ల ఆందోళన

డి. యం. కె. జనరల్ కౌన్సిల్ చే

మధురై, డిసెంబరు 8

హిందూ మహాసముద్రంలో అమెరికా, బ్రిటన్‌లు నౌకా స్థావరాలు ఏర్పాటు చేయడంపట్ల డి. యం. కె జనరల్ కౌన్సిల్ నేడు ఒక తీర్మానంలో తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది

అసియా, ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా వున్న ఈదేశాల పైభాగాన తీవ్రంగా ఖండించింది బ.ర.న ల్ ఈ సమస్యను ప్రస్తావించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

కావేరి జలాల వివాదానికి సామరస్య పూర్వక పరిష్కారాన్ని కనుగొన్నందుకు గాను కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు, తమిళనాడు, కేరళ, కర్నాటక ముఖ్యమంత్రులకు ఈ సమావేశం ఒక తీర్మానంలో అభినందనలు తెలిపింది.

ఆహార ఉత్పత్తి, విద్యుత్ ఉత్పాదన అను దృష్టిలో ఖుంచుకొని అంతర్రాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనవలసిందిగా కేంద్రాన్ని కోరింది

రెండురోజులపాటు జరిగిన ఈ సమావేశం నేడు ముగిసింది. వివిధ అంశాలపై సమావేశం 20 తీర్మానాలను ఆమోదించింది.

బస్సు ప్రమాదంలో మరణించినవారికి సాయం

ఇటీవల కొడైకెనాల్‌వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రు. 50 వేల చొప్పున చెల్లించటం జరుగుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ ప్రకటించారు.

22 కుటుంబాలకు చెందిన 27 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

జెక్ ప్రధాని స్ట్రాగల్‌కు వీడ్కోలు

బొంబాయి, డిసెంబరు 8

జెకోస్లొవేకియా ప్రధాని లుబోమిర్ స్ట్రౌగల్‌కు, ఆయన సతీమణికి నేడు బొంబాయి విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు చెప్పబడింది

భారతదేశంలో వారంరోజుల పర్యటన పిదప వారు ప్రేగ్ బయలుదేరి వెళ్ళారు.

మహారాష్ట్ర గవర్నరు శ్రీ అలియావర్ జంగ్, ఆయన సతీమణి, పలువురు మిలటరీ, పోలీసు అధికారులు వీడ్కోలు చెప్పేందుకు విమానాశ్రయానికి వచ్చినవారిలో వున్నారు.

రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ "డ్రా"

హైదరాబాద్‌కు 6 పాయింట్లు

హైద్రాబాద్, డిసెంబరు 8

హైద్రాబాదు చారిత్రహమూర్ స్టేడియంలో గత మూడు రోజులుగా తమిళనాడు-హైద్రాబాద్ జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ "డ్రా"గా ముగిసింది.

మొదటి ఇన్నింగ్స్‌లో హైద్రాబాద్ 65 పరుగుల ఆధిక్యతతో ఉండి రోనస్ పాయింట్‌తో సహా మొత్తం 6 పాయింట్లు సాధించింది.

తమిళనాడు మూడు పాయింట్లు సాధించింది.

స్కోరు వివరాలు :

తమిళనాడు మొదటి ఇన్నింగ్స్ : 241.

హైదరాబాదు మొదటి ఇన్నింగ్స్ : 306

తమిళనాడు రెండవ ఇన్నింగ్స్ : 194 (9 వికెట్లకు).

హైదరాబాదు రెండవ ఇన్నింగ్స్ : 26 (వికెట్ నష్టపోకుండా)

తమిళనాడు ఓపెనర్ మైకేల్‌రాయ్ 108 పరుగులు చేయటం నేటి విశేషం.

జలంధర్ క్రికెట్ పోటీ 'డ్రా'

గత మూడు రోజులుగా జలంధర్‌లో వెస్టిండీస్ ఉత్తర మండలం జట్లమధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ "డ్రా"గా ముగిసింది

స్కోరు వివరాలు :

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ : 410 (5 వికెట్లకు) డిక్లేర్.

ఉత్తర మండలం : 302 9 వికెట్లకు డిక్లేర్)

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్ : 236 (4 వికెట్లకు)

పార్లమెంట్‌కు రాజీనామా

వాజ్‌పాయ్ ప్రకటన

గంగానగర్, డిసెంబరు 8

పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ నేడిక్కడ ప్రకటించారు.

పార్టీ అనుమతి లభించిన వెంటనే రాజీనామా పత్రాన్ని లోక్‌సభ స్పీకర్‌కు పంపిస్తానని అన్నారు.

బీహార్ అసెంబ్లీ రద్దుకు జయప్రకాశ్ కొనసాగిస్తున్న ఉద్యమానికి తమ పార్టీ మద్దతును పునరుద్ఘాటిస్తూ సర్వోదయ నాయకునితో కొన్ని బేధాభిప్రాయ లున్నప్పటికీ సామాజిక మార్పు అవశ్యకత వల్ల ఉభయులమూ ఏకీభవిస్తున్నామని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు

లోక్‌సభ వ్యవధిని పొడించే హక్కు ప్రధానికే వున్నట్లయితే తాము ఎన్నుకున్న శాసనసభ రద్దు కావాలని డిమాండ్ చేసే హక్కు ప్రజలకు ఎందుకు లేకుండా పోవాలని ఆయన అన్నారు.

"సంపూర్ణ పరివర్తనకోసం సామాజిక దుర్గుణాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన" అవసరం వుందన్నారు.

జయప్రకాశ్‌ను ఆయన ఆందోళనను పోలీసుట్రత్రికలు విమర్శిస్తున్నాయని యిది విజయానికి మన అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం తప్ప మరొకటికాదని ఆయనచెప్పుకున్నారు

ప్రధాని శ్రీమతి గాంధీ మధ్యంతర ఎన్నికలు జరపాలనుకుంటే అందుకు తాము కూడా సిద్ధంగానే వున్నామని అయితే ఎన్నికల చట్టాన్ని సవరించాలని ఆయన అన్నారు.

అన్ని పార్టీల ఎన్నికల అమ్ము ప్రతుత్వమే భరించాలన్నారు.

మలేషియా యూనివర్శిటీ సైన్యం స్వాధీనం

కౌలాలంపూర్, డిసెంబర్ 8

మలేషియా యూనివర్శిటీని నేడు సైన్యం స్వాధీనం చేసుకుంది.

గత వారం రోజులుగా యూనివర్శిటీ విద్యార్థులు అధికధరలకు వ్యతిరేకంగా నగరంలో ప్రదర్శనలు కొనసాగిస్తున్నారు.

సైన్యం సరిగ్గా తెల్లవారుజామున యూనివర్శిటీ ఆవరణలో అడుగుపెట్టింది.

సైనికులు హాస్టల్‌లోని ప్రతి రూము సోదా చేస్తున్నట్లు విద్యార్థులు తమకు పంపిన ఫోన్‌లో తెలిపారని రాయిటర్ విలేకరి రాస్తున్నారు

అరెస్టుల వార్తలు వెంటనే తెలియరాలేదు.

పనిదినాల నష్టం తగ్గుదల

బొంబాయి, డిసెంబరు 1

1972 లో మొత్తం 2 కోటి 54 లక్షల పని దినాలు కుంటుపడగా అనంతర 1973 లో కోటి 79 లక్షలకు తగ్గిందన్నారు

1973-74 సంవత్సరపు రిజర్వ్‌బ్యాంక్ నివేదికలో పై విషయం తెలిపారు.

1972 లో సమ్మెల రంగంలో ఎక్కువ పనిదినాల నష్టం జరగ్గా 1973 లో బొగ్గు తవ్వకం గనుల్లో ఎక్కువ పనిదినాల నష్టం జరిగిందని అందులో తెలిపారు.

చావన్, కమల్‌హుస్సేన్ చర్చలు

ఢాకా, డిసెంబరు 8

భారత, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు చావన్, కమాల్‌హుసేన్‌లు నేడిక్కడ ఉభయదేశాలకు ఆసక్తికరమైన అంశాలపై చర్చలు జరిపారు. చర్చలు రెండుగంటల పాటు జరిగాయి. జరగిందేమీ వారిద్దరుపుర సహాయకులు లేకుండా చర్చించారు

అనంతరం శ్రీ చావన్ విలేకరులతో మాట్లాడుతూ ద్విపక్ష సంబంధాలతోపాటు అనేక సమస్యలపై చర్చించామన్నారు.

చర్చల సందర్భంగా శ్రీ చావన్‌తో విదేశాంగ కార్యదర్శి కేవర్‌సింగ్, వింయుక్త కార్యదర్శి కె సి మీనన్, ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ అత్మానీ ప్రభృతులు, కమాల్ హుసేన్‌కు బంగ్లా విదేశాంగ కార్యదర్శి ఎక్రుద్దీన్‌అహ్మద్, న్యూఢిల్లీలోని హైకమిషనర్ ఎ. అర్. మాలిక్, విదేశీవాణిజ్య కార్యదర్శి మామర్ ఇస్లాం ప్రభృతులు సహాయకులుగా పాల్గొన్నారు

మృతవీరుల స్థూపం సందర్శన

ఢాకా, డిసెంబరు 8

బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నభారతవిదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చావన్ యిక్కడ 40 కిలోమీటర్ల దూరంలో సహర్‌లో మృతవీరుల స్మారకస్థూపంపై నేడు పుష్పగుచ్ఛాలు వుంచారు.

ఈ సందర్భంలో పైవిశదంధాన్ని స్వీకరించారు. భారత హైకమీషనర్ శ్రీ సమర్‌సేన్ ఇతర అధికారులు కూడా హాజరయ్యారు.

శ్రీ చావన్ ఒక ప్రకటనలో బంగ్లాదేశ్ విముక్తికి ప్రాణాలొడ్డిన వారి స్మారకస్థూపాన్ని దర్శించడానికి గర్వపడుతున్నానని అన్నారు.

వారిత్యాగాన్ని ధైర్యాన్ని చిరస్థాయిగా ఈ ప్రదేశం గుర్తు చేయగలదని అన్నారు.

రాతియుగం ప్రదేశాలు

కండీపూర్, డిసెంబరు 7

హిమాచల్ ప్రదేశ్‌లోని నర్మదా ప్రాంతంలో రాతియుగంనాటి ప్రదేశాలు కనుగొనబడ్డాయి.

బ్యాంకింగ్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబాటుతనం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 8

బ్యాంకింగ్ పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ వెనకబడి వుండటం వల్ల పలువురు వక్తలు నేడిక్కడ ఆందోళన ప్రకటించారు

మారుతున్న ఆర్థిక సామాజిక పిలువం, ప్రజల ఆశల దృష్టిలో వాణిజ్య బ్యాంకులు నిర్వహించవలసిన పాత్రగూర్చి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్వైజింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సదస్సులో పలువురు పాల్గొన్నారు.

దేశంలో సగటున ప్రతి 32 వేల మందికి ఒక బ్యాంకు వుండగా ఆంధ్రప్రదేశ్‌లో 35 వేల మందికి ఒక బ్యాంకు వున్నది. పంజాబ్‌లో 16 వేలమందికి, కేరళ, కర్ణాటకలలో 18 వేలమందికి ఒక బ్యాంకు సేవ చేస్తున్నది. దేశంలో మొత్తం 440 లక్షల మంది డిపాజిట్లు, 60 లక్షలమంది రుణాలు తీసుకొనగా ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది డిపాజిటర్లు 6 లక్షలమంది రుణం తీసుకొన్నవారు వున్నారు.

సదస్సును అధ్యక్షత వహించిన రోళ్ల భవనాలాళ మంత్రి శ్రీ తనుమోలు వెంకట్రావు ప్రసంగిస్తూ రుణాలను త్వరగా యివ్వాలని సూచించారు.

సదస్సు ప్రారంభించిన వ్యాయశాల మంత్రి శ్రీ ఆనిద్‌పాషా ప్రసంగిస్తూ బ్యాంకింగ్ వ్యవహారాలను ఎక్కువ చేయడం ఒక విధంగా సంక్షేమాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి సూచించగలమన్నారు. 80 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తుండగా 80 శాతం బ్యాంకింగ్ నగర ప్రాంతాలలో జరుగుతున్నదన్నారు

బ్యాంకింగ్ ప్రాముఖ్యతను ప్రజలవద్దకు వెళ్ళి వివరించాలని జాతీయబ్యాంకు శ్రీ డి. రామారావు సూచించారు. బ్యాంకులు జాతీయం చేసినవుడు తమకు రుణాలు లభించగలవని రైతులు ఆశించారని, అవి పొరపాటని వారు గ్రహించారని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అన్నారు. స్టేట్‌బ్యాంక్‌అఫ్ ఇండియా లోకల్‌బోర్డు సభ్యులు శ్రీ ఇ. వి. వి. రామయ్య ప్రసంగించారు

అఖిలభారత స్టేట్‌బ్యాంక్ అఫ్ ఇండియా సర్వీసింగ్ స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పి. కోటయ్య సదస్సుగూర్చి వివరించారు. దేశం మొత్తంమీదగల డిపాజిట్లలో 40 శాతం అధ్వాన్నంలో, 52 శాతం బొంబాయి, కలకత్తా దిల్లీ, మద్రాసులలో వున్నాయన్నారు. 8 కోట్ల రైతులలో 24 లక్షల మంది మాత్రమే జాతీయ బ్యాంకులనుండి రుణాలు పొందగలుగుతున్నారన్నారు.

విజయవాడ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. యస్. జి. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

రు. 2500/- ల వరకు
నగదు బహుమతులు పొందండి
క్రిష్టమస్, సంక్రాంతి పండుగలకు తగ్గింపు ధరలు

నాణ్యమైన సరికొత్త వస్త్రములపై 5% నుండి 25% వరకు
రెంట్స్ రెడీమేడ్ వస్త్రములపై 25% నుండి 50% వరకు
తగ్గింపు ధరలతోపాటు ఆకర్షణీయమైన నగదు బహుమతులు పొందండి
మా యీ క్రింది ధరములలో దేనికోసైనా కొన్న ప్రతి రు. 25/- లకు మించిన నగదు బిల్లుమీద ఒక కూపనుస్టాంపు సంపాదించి బహుమతి పొందండి.
బహుమతులు:
ప్రథమబహుమతి: రు. 2,500/- ద్వితీయబహుమతి: రు. 1,116/- తృతీయబహుమతి: రు.558/-
101 కన్సోలేషన్ బహుమతులు అందమైన ఫాన్సీ టర్కీ టవల్స్ 1 చొ॥
ఈ పదవకాశము 9-12-74 నుండి 15-1-75 వరకు మాత్రమే
వేలకొలది గ్యారంటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి పట్టుచీరలు 100% పెరిలిన్, నైలెక్సు నైలాన్, ఆర్లాన్ ప్రింటు చీరలు, టెరీన్ షూటింగులు, షర్టింగులు, నాణ్యమైన అప్పారములు మిల్లు, చేనేత, ఉలెన్ వస్త్రములకు
1) లక్ష్మి జనరల్ స్టోర్సు 2) లక్ష్మిషోరూమ్ 3) లక్ష్మి డిపార్టుమెంటుస్టోర్
4) లక్ష్మి హ్యాండులూమ్ టెక్సుటైల్స్ 5) లక్ష్మి సిల్కు హౌస్
బీసెంట్ రోడ్ - గవర్నరు పేట
6) బిస్సా లక్ష్మీపతిశాస్త్రి (ధరం) 7) వస్త్రసుందరి,
బ్రాంచి : కాంగ్రెస్ ఆఫీస్ రోడ్ కాళేశ్వరరావు రోడ్ విజయవాడ-2
వివరములకు మా సాపులవద్ద విచారించి తెలుసుకొనండి
Phones: 77052, 73467, 77055, 75033, 73441
మా : బహుమతుల పంపకం విషయంలో సర్వాధికారములు మావే

కృతజ్ఞత
మేము
న్యూక్లాత్‌షోరూమ్
ప్రారంభించి
నేడు 5 వ సంవత్సరములో ప్రవేశించుచున్న సందర్భమున మావ్యాపారఅభివృద్ధికి గత 30సంవత్సరములనుండి తోడ్పడుచున్న కొనాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞత తెలియపరచుకొనుచున్నాము.
శుభకార్యములకు,
పండుగలకు
సరికొత్త రకాలు, తగ్గింపు ధరలలో
మీరుకోరిన అన్ని డిజైన్లలో వచ్చినవి.
దయచేయగలందులకు కోరుచున్నాము.
చల్లా బులిశివయ్య&కో
భీమవరం ఫోను : 227
గమనిక : ఇటీవల తగ్గిన రేట్లలో అన్ని రకములు వచ్చినవి.

విశాలాంధ్ర

1974 డిశంబరు 9 సోమవారం

మకారియోస్ తిరిగి రాక

సైప్రస్ ప్రజల నాయకుడు, అధ్యక్షుడు మకారియోస్‌కు స్వదేశంలో అఖండ స్వాగతం లభించింది. నాటో కుట్రదారులకు ఇది చెంపపెట్టు. అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తూ శాంతి, ప్రజాస్వామ్య పంథాలో పయనిస్తున్న మకారియోస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు, సైప్రస్‌ను నాటో కీలుబొమ్మగా మార్చేందుకు అయిదు నెలల క్రితం జరిగిన విద్రోహ కుట్ర ఫలితంగా ఆనాడు మకారియోస్ దేశం విడిచి వెళ్ళిపోవలసి వచ్చింది. ఆ తరువాత సైప్రస్‌లో యుద్ధం ప్రజ్వరిల్లడం, టర్కీ సైన్యం కొంత భూభాగాన్ని ఆక్రమించటం, గ్రీసు, టర్కీ సైన్యాలు సైప్రస్‌లో తిష్టవేసుకొని కూర్చుండటం జరిగింది.

ఆ నాటి గ్రీకు సైనిక ముఠా ప్రభుత్వం సైప్రస్‌లో సాగించిన కుట్ర గ్రీకు సైనిక ముఠాకే ఎదురుదెబ్బ తగలటంతో ఆ ప్రభుత్వస్థానే గ్రీసులో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. గ్రీసులో సామ్రాజ్యవాదవ్యతిరేక ప్రజాపెల్లుబ విజృంభించటంతో నాటో కూటమి సైనిక మండలి నుండి గ్రీసు ఉపసంహరించుకుంది. సైప్రస్ స్వాతంత్ర్యం, సర్వం సహాధికారం, భౌగోళిక సమగ్రతలను సంరక్షించాలని సైప్రస్ ప్రజలతోపాటు ప్రపంచ ప్రజానీకం ఎలుగెత్తి చాటింది. ఇరానలోనూ, వెలుపలా సోవియట్ తిదితర సోషలిస్టుదేశాలు, భారతదేశం లాంటి అలీనదేశాలు సైప్రస్ ప్రజల స్వాతంత్ర్యానికి అండగా నిలబడ్డాయి.

నాటో దురాక్రమణ శక్తులు సృష్టించిన సైప్రస్ సంక్షోభం ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమయింది. అపార నష్టం సంభవించింది. 2 లక్షల మంది ప్రజలు కొంపగోడూ వదలి, దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. వేలాది మంది మరణించారు. ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది.

నికోషియాలో తాత్కాలిక అధ్యక్షుడు క్లెరైడ్స్, టర్కిష్ సైప్రస్టైట్ల నాయకుడు డెంక్టాస్ గత నెలలో జరిగిన సంభాషణలు ఖైదీల మార్పిడి పాఠశాలల పునఃప్రారంభం లాంటి సమస్యలు పరిష్కారం కావటానికి దోహదం చేసాయి. నవంబరు 6 న సైప్రస్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలన్నింటిలో కర్ఫ్యూను ఎత్తివేయడం జరిగింది.

డిసెంబరు 1 వ తేదీన గ్రీకు ప్రధాని కారమాన్లిస్, మకారియోస్‌ల మధ్య జరిగిన ఫలప్రదమైన చర్చల పర్యవసానంగా సైప్రస్ సమస్యపై ఒక సమిష్టి అంగీకారం కుదిరిందని, టర్కీతో శాంతి సంప్రతింపుల పునరుద్ధరణకు కావలసిన భూమికను తయారు చేయటం జరిగిందని తెలుస్తున్నది.

మరోవైపు నాటో దురాక్రమణ శక్తులు తమ దుష్ట వ్యూహాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి. దురాక్రమణ సైన్యాలు ఉపసంహరణ జరగలేదు. సైప్రస్‌ను విభజించే ప్రయత్నం ఊడనేతుంది. ఫాసిసు సంస్థ 'ఎవోకా-బి' విచ్ఛిన్న కార్యకలాపాలు సాగిస్తూనే ఉన్నది. ఈ కుట్రలన్నింటికి వ్యతిరేకంగా సైప్రస్ ప్రజలు దేశభక్తియుత శక్తులు సమైక్యంగా నిలబడినపుడే సైప్రస్ స్వాతంత్ర్యం, సర్వం సహాధికారం, భౌగోళిక సమగ్రతకు గ్యారంటీ. సైప్రస్ కమ్యూనిస్టుపార్టీ పేర్కొన్నట్లు ప్రజాస్వామ్య ఎన్నికలద్వారా అధ్యక్షుడయిన మకారియోస్ స్వదేశం రాక సైప్రస్ ప్రజల అభిప్రాయానుగుణంగా సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందని ఆశిద్దాం.

బ్యాంకు డిపాజిట్ల పెకరణపై ధరల ప్రభావం

విజయవాడ డిసెంబరు 7

డిపాజిట్ల పెకరణ కార్యక్రమంలో రు. 7 లక్షలపైగా పేరుకుపోయిన పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ శ్రీ ఏ. శివ శ్రీ మరణ విన్న ప్రకటించారు.

బ్యాంకు డిపాజిట్ల పెకరణ పక్షోత్సవం సందర్భంగా 233 మంది కొత్త అకౌంట్లు ప్రారంభమయ్యాయన్నారు. ధరల పెరుగుదల, యస్ కరెంట్స్ అధికారులు యిటీవల జరిపిన దాడుల వలనం తి వాణిజ్యస్తులు చేయటానికి చాలమంది ముందుకురావటం లేదన్నారు. గతసంవత్సరం లుపేపరంగా వత్తరంగా రు. 11 లక్షలు పెకరించగలగగా యీ సంవత్సరం రు 7లక్షల 80 వేలు మాత్రమే పెకరించగలిగినన్నారు

ఏరియా మేనేజర్ శ్రీ శె.కృష్ణమూర్తి ప్రసంగిస్తూ బ్యాంకు జాతీయకరణముందు తమ బ్యాంకుడిపాజిట్లు రు.350కోట్లు ఉండగా యిప్పుడు రు. 730 కోట్లకు పెరిగిందన్నారు. జాతీయకరణ అనంతరం తేదీ 22శాతం పెరుగుతుండగా, ధరలపెరుగుదలకారణంగా 1974లో 10 శాతంమాత్రమే పెరిగిందన్నారు.

సీనియర్ మేనేజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరావు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలందు మొబైల్ బ్యాంక్ ద్వారా ధనాన్ని అందజేయాలని సూచించారు.

పూర్వ పార్టీ మేనేజర్ శ్రీ జి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రద్ధాళు దేవస్థాన ఫైనాన్స్ శ్రీ వి. శోభనాచలం లక్ష్మి అకౌంట్ హోల్డర్స్‌కు బహుమతులు అందజేశారు. (పి. పి.)

భువికి సోయుజ్ రాకకు సన్నాహాలు

మాస్కో, డిసెంబరు 7

సోయుజ్-16 యాత్రికులు అంతరిక్షంలో తమ పోరాల కార్యక్రమం ముగించుకొని భువికి తిరిగి రావడానికి సన్నాహాలు చేస్తున్నారని సోవియట్ వార్తా సంస్థ టాస్ తెలిపింది.

మాస్కో కాలమాన ప్రకారం నేడు 12 గంటలవరకు సోయుజ్-16 భూమి చుట్టూ 81 ప్రదక్షిణలు చేసింది.

సోయుజ్ యాత్రికులు అనాటోలి ఫిలిప్చెంకో, వి కొలాయ్ రుకావిష్నికొవ్‌లు దిజ్యంతరం పొడవు పెద్దది ఒకటి తీశారు. పరికరాలలోని ప్రధాన భాగాలు పరీక్షించటానికి నక్షత్రాలతో నిండివున్న ఆకాశంలో ఒక భాగాన్ని ఫొటోతీశారు. ఈవారికరాలను వచ్చేసంవత్సరంరంజాలైన నెలలలో సోయుజ్-అపోలో సంయుక్త అంతరిక్షయానంలో పృథ్వీమ సూర్యగ్రహణం కల్పించటానికి ఉపయోగిస్తారు.

విద్యుత్‌బోర్డు అనుచిత వైఖరి

తిరుపతి, డిసెంబరు 8

1974 మార్చిలో విద్యుత్ బోర్డు, విద్యుత్ శాఖ మంత్రి యిచ్చిన హామీలను విద్యుత్ కార్మికులను విద్యుత్ బోర్డు రిటైర్ ఇంజనీర్ దాస్ని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (ఫ్రాంతీయ శాఖ అధ్యక్షులు శ్రీ కె. నాగభూషణం ఒక ప్రకటనలో విమర్శన తెలిపారు

ఈ నెల 11 వ తేదీ నుండి జరపదలచిన సమ్మెను కార్మికులు జయంతో జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రామ్‌సుభాగ్‌సింగ్ ఉద్యమం

జయప్రకాశ్‌కు వ్యతిరేకంగా

న్యూఢిల్లీ, డిసెంబరు 7

శ్రీ జయప్రకాశ్ ఆందోళనమండి ప్రజలను దూరంగా నుండటానికి వుద్యమాన్ని ప్రారంభిస్తానని విన్న కాంగ్రెస్‌లో తిరిగి చేరిన మాజీ మంత్రి శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ అన్నారు.

బీహార్‌లో అసలు ఉద్యమం జయప్రకాశ్‌దే కాదని, విద్యార్థులదని ఆయనన్నారు.

ఇటీవల జె. పి ఉద్యమం కోసం పనిచేసినప్పుడు కూడా విద్యార్థుల కోర్కెల విషయమై గట్టిగా చెప్పడం జరిగిందని తెలిపాడు.

గఫూర్ మంత్రివర్గం రాజీనామా సమస్యపై ప్రస్తుతం సమాధానమిస్తూ ఎవరో ఎవరిని వదులుకోవాలని తాను ఎలా కోరగలనని అన్నారు.

బీహార్‌లో కాంగ్రెసు విమర్శలకు గురవుతున్న తరుణంలో కాంగ్రెసులో "ఎందుకు చేరుతున్నారని ప్రశ్నించగా "కాంగ్రెసుకు చెందినవాడిని, నా కళ్ళముందు కాంగ్రెసు పోవడం సహించలేను" అని అన్నారు.

వాస్తవానికి కాంగ్రెసును నేను ఎప్పుడు వీడలేదు. ఎన్నికలగుర్తుపై సుప్రీం కోర్టు తీర్పునిచ్చినతర్వాత ఒకే కాంగ్రెసు పార్టీ వున్నది. సిండికేట్‌తో కొంతకాలంగా నా సంబంధాలు బాగాలేవు" అని చెప్పారు

ఎలాంటి షరతులు లేకుండా శ్రీ కామరాజ్‌ను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని కోరారు.

కాంగ్రెసు పార్టీ భూ సంస్కరణలు, ధాన్యసేకరణ విధానం బాగానే వున్నదని, అయితే అన్ని వర్గాల మధ్య సంపద, ఆదాయం సరిసమానంగా వుండడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు

103 దుప్పట్లక్రింద నిద్ర

మినియపోలిస్, డిసెంబరు 8

హాకిన్స్, బిర్ అనే ఇరువురు కాలేజి విద్యార్థులు నిద్రలో ప్రపంచ రికార్డు స్థాపించారు.

నిద్ర అంటే మామూలు నిద్రకాదు 114 కిలోగ్రాముల బరువాటి బరువుగల 103 దుప్పట్లు మీద కప్పుకుని వారు - కాసేపే కాదండి - గాఢంగా నిద్రపోయారట.

103 దుప్పట్లు ఒకదానిమీద ఒకటి పరిస్తే వాటి ఎత్తు 2అడుగులకు పైగానే ఉంటుంది.

134 కిలోగ్రాముల బరువుకు మందం కూలిపోకుండా మంచం కింద ఓ చిన్న కారు జాక్ పెట్టారట.

103 దుప్పట్ల క్రింద హాస్న్ నాలుగు గంటలు, బిర్ 15 నిముషాలు నిద్రపోయి మొదటివ్యక్తి 3 పౌండ్లు, రెండవ వ్యక్తి ఒక పౌను బరువు కోల్పోయారట.

పట్టాల మంజూరులో జాప్యం

పాల్వంచ తా॥ వ్యవసాయ కార్మిక మహాసభ విమర్శ

ఖమ్మం, డిసెంబరు 7

ఎంతో కాలంగా ప్రభుత్వ భూములపైన అర్జీ కలిగివున్న వారు పేద కుటుంబాలకు పట్టాలు యివ్వడంలో కలుగుతున్న జాప్యాన్ని విమర్శిస్తూ ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ తీర్మానించింది

ఖమ్మంజిల్లా, పాల్వంచ తాలూకా వ్యవసాయ కార్మికసంఘ మహాసభ గత నెల 18 వ తేదీనాడు ఎన్కూరు గ్రామంలో జరిగింది. మహాసభలో పై మేరకు తీర్మానాన్ని ఆమోదించారు మహాసభకు శ్రీ షేకుఇమాం అధ్యక్షత వహించారు పలువురు గ్రామాలనుంచి 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు

జిల్లావ్యవసాయకార్మిక సంఘకార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న వ్యవసాయ కార్మికసంఘ కార్యకలాపాలపైన, సంఘ విస్తారణంపైన పోర్టు యిచ్చారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులుగా శ్రీ బంధ్ల జోగయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ మహ్మద్ ఖాజా మొహినొద్దీన్, కార్యదర్శిగా శ్రీ గడిరి సీతారామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ తాటి సత్యంలో పాటుగా 17 గురితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఆ రాత్రి శ్రీ మాదినేని వట్టారిరామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, తాసనసభ్యులు శ్రీచువ్వా దేవదేవరావు, శ్రీ పి. సూర్యనారాయణ, జిల్లాయువజన సంఘ అధ్యక్షులు శ్రీ అళ్ళ గురుప్రసాదరావు ఖమ్మం తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వాసుపల్లి పుల్లయ్య, శ్రీ గడిరి సీతారామయ్యలు మాట్లాడారు. సభలో కనీసం మంది ప్రజలు పాల్గొన్నారు.

సభలు-సమావేశాలు

ఈ నెల 13 వ తేదీ సాయంత్రం 3 గంటలకు శ్రీశైల అంగడి అరిండియా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ జరుగుతుంది.

ఆయిల్స్ రిఫైనరీ కాన్టాక్టు లేబర్ యూనియన్ IV డివిజన్ 324 వ నెంబరు బ్రాంచి నెల 15 వ తేదీన సెయింట్ ఆన్స్ హైస్కూలు ఆవరణలో జరుగుతుంది.

పెద్దపల్లి తాలూకాలో అనావృష్టి పరిస్థితి

సహాయ కార్యక్రమాలకై విజ్ఞప్తి

పెద్దపల్లి, డిసెంబరు 7

శ్రీకాకుళంజిల్లా పెద్దపల్లి తాలూకాలో అనావృష్టివల్ల పెద్దపూర్తిగా పాడైపోయాయి పశుగ్రాసానికి కూడా కొరత ఏర్పడింది.

జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఉప్పాడ రామారావు గిరిజన నాయకులు శ్రీ పి. కృష్ణమూర్తి, పాలకొండ పాలెం సొసైటీ అధ్యక్షులు శ్రీ యస్. యం. చిన్న, తదితరులు తేదీన జిల్లాకలెక్టరును కలుసుకొని మెమొరాండాన్ని అందచేశారు.

తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలని, లెవీ వసూలునుండి తాలూకాను మినహాయించాలని. కిస్తు మాఫీ చేయాలని, తక్కావీ రుణాల వసూళ్ళను నిలిపివేయాలని, వలసపోతున్న పేలాది కార్మికులకు పనులు కల్పించేందుకు కరువు పనులు వెంటనే ప్రారంభించాలని, విత్తనాలు పశుగ్రాసం కొనుగోలు చేసుకొనేందుకు సన్నకారు రైతులకు, హరిజనులకు రుణాలు యివ్వాలని మెమొరాండంలో వారు కోరారు

మెమొరాండంలో అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టరు ప్రతినిధి వర్గానికి తెలిపారు.

గిరిజన మహాసభ

శ్రీకాకుళంజిల్లా పెద్దపల్లి తాలూకా గిరిజన మహాసభ యీ నెల 4 వ తేదీన జయపురం గ్రామంలో జరిగింది. సభకు శ్రీ ఇ. పోలయ్య అధ్యక్షత వహించారు.16 గ్రామాల నుండి దాదాపు 250 మంది ప్రతినిధులు సభకు హాజరయ్యారు. గిరిజనుల సమస్యల గురించి జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ ఉప్పాడ రామారావు, గిరిజన నాయకులు, రాంపురం సర్పంచి శ్రీ పి. కృష్ణమూర్తి, పహాడాల స్తరణాధికారి శ్రీ ప్రసాదరావులు ప్రసంగించారు. గిరిజన సహకార సొసైటీలో సభ్యులుగా చేరవలసిందిగా వారు కోరారు

పాలకొండ కూపు సొసైటి అధ్యక్షులుగా శ్రీ యస్. యం. చిన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ ఇ. పోలయ్య, కోశాధికారిగా శ్రీ పి. హెచ్. అప్పన్న, కార్యదర్శిగా శ్రీ కె. ముసిందును, మరో ముగ్గురు డైరెక్టర్లను సమావేశం ఎన్నుకుంది.

సొసైటికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

భారత-అల్జీరియాల మధ్య నిపుణుల మార్పిడి

అల్జీర్స్, డిసెంబరు 7

ఉభయ దేశాల మధ్య నూనె, పరిశ్రమల రంగంలో సహకారానికిగల అవకాశాలను పరిశీలించేందుకు భారత - అల్జీరియాలు త్వరలో నిపుణుల కమిటీలను మార్పిడి చేసుకోబోతున్నాయి.

భారత పెట్రోలియం, రసాయనాలమంత్రి శ్రీ కె. డి. మాలవీయ గత రెండురోజులుగా యిక్కడ ఆరువుతున్న ఇర్పల సందర్శించగా పై విషయానికి వచ్చారు.

విశాఖలో అ. ర. సం. కవితా గోష్ఠి

విశాఖపట్టణం, డిసెంబరు 7

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం విశాఖజిల్లా అధ్యక్షుడు సంఘం సమ్మేళనం నవంబరు 30, సాయంత్రము 6 గంటలకు జరిగింది. సమ్మేళనానికి డాక్టరు పి అప్పిశ్వరరావు రచనే, హిందీభాష అధ్యక్షత వహించారు. సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాల నుండి ప్రముఖ కవులంతా పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ చాదు సుబ్బారావు కవులను సభకు పరిచయం చేశారు.

ప్రముఖ కవులు శ్రీ గజ్జల మల్లారెడ్డి, శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి, ఎటుకూరి ప్రసాద్, అప్పిశ్వదీపక్, పులుపుల శివయ్య, తిరునగరి రామాంజనేయులు ఎం.రామకోటి, దాట్ల రాజు, కృష్ణబాబు సత్యనారాయణ మూర్తి, బాగంటి రామారావు స్వీయకవితలు చదివారు.

ఎటుకూరి ప్రసాద్ పాడిన తమ కవిత 'జనం తెలివిమీరారా' సభికుల్ని ముగ్ధుల్ని చేసింది. శ్రీ అప్పిశ్వదీపక్ 'ఉప్పెనలారేరా' గేయాన్ని పాడి వినిపించారు.

శ్రీ జి. కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది.

అమీర్ ఖుస్రూ సప్తమ శతజయంత్యుత్సవాలు

విశాఖపట్నం, డిసెంబరు 7

జాతీయ జయంత్యుత్సవ మండలి కోరికను పురస్కరించుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయ హిందీభాషాసమితి ఆధ్వర్యంలో అమీర్ ఖుస్రూ సప్తమ శతజయంత్యుత్సవాలు గతనెలలో జరుపబడినాయి. ప్రత్యేకించి గోష్ఠి కార్యక్రమం 9, 16 23 తేదీలలో ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు. అమీర్ ఖుస్రూ వ్యక్తిత్వం గురించి వారి రచనల వివిధతను వాటిలో మొత్తం పదిహేను వ్యాసాలు హిందీలోనేకాక తెలుగులోను, ఇంగ్లీషులోను చదువబడినాయి పై కార్యక్రమానికి హిందీ భాధ్యక్షులు ప్రొఫెసరు జి సుందరరెడ్డి అధ్యక్షత వహించారు. అమీర్ ఖుస్రూ జాతీయ కవి, హిందీ భాషను ప్రభావితంలో రూపొందించిన పండితుడు. సంగీత శాస్త్రజ్ఞుడేకాదు మొట్టమొదట భారతీయ భాషల నన్నింటిని సర్వేచేసిన భాషా శాస్త్రవేత్త, మహా మనిషి యని అధ్యక్షులు తమ ప్రసంగంలో వ్యాసంలో కొనియాడినారు;

విద్యా విధానంలో సమూల మార్పులు

శ్రీ పి.రామమూర్తి డిమాండ్

విజయనగరం, డిసెంబరు 7

పంచాయతీరాజ్ నుండి విద్యా విధానాన్ని వేరుచేయాలని, కొఠారి కమిషన్ సిఫార్సులు ప్రకారం విద్యా విధానంలో మార్పులు చేయాలని రాష్ట్ర టీచర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు

ఈ నెల 5వ తేదీన యిక్కడ జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా డిమాండ్ చేశారు.

గుప్త దానాన్ని వెంటనే తీయటానికి కర్యలు తీసుకొనాలని అన్నారు. కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం యివ్వాలని, ఇంటి అద్దె అలవెన్సు కూడా మంజూరు చేయాలని కోరారు.

జిల్లా టీచర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. వి. రమణయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యు. ఎ. నరసింహారావులు ప్రసంగించారు.

సమితి మహారాజ ప్రభుత్వ టి ఇ డి. ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. సి. శర్మ అధ్యక్షత వహించారు.

స్థానిక టీచర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ రామరాజు సభ్యులకు స్వాగతం చెప్పగా శ్రీ యస్ ముద్దుకృష్ణ వందన సమర్పణ చేశారు.

వింజమూరు ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్రమ చర్య

నెల్లూరు, డిసెంబరు 7

నెల్లూరుజిల్లా వింజమూరులో విద్యుత్ పంపిణీకి 10 మంది దీపాలు వున్నాయి దీపాలు విద్యుత్ సక్రమంగా పంపిణీ చేయటంలేదని ప్రజలు ఫిర్యాదుచేస్తూనేవున్నారు. ఈనెల మొదటి వారంలో యధాప్రకారం దీపాలకు విద్యుత్ పంపిణీ జరిగింది. గ్రామంలో ఎవరికి కార్డులు లేనందున, కాగితాలమీద వేసుకొని దీపాలకు లిచ్చి యిస్తున్నారు. దీన్ని అవకాశంగాతీసుకుని దీపాలు చాలామందికి విద్యుత్ లేనని చెప్పారు.

ఈ విషయంపై వింజమూరు కమ్యూనిస్టుల కార్యకర్త, శ్రీ అయ్యావుపేట్టి కోటారెడ్డి ఈ నెల 8న వింజమూరు ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ నాగభూషణంకు ఫిర్యాదు చేశారు. శ్రీ కోటారెడ్డి చెప్పిన సమాధానం అధికారం అధికారి అనే విషయాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించిన పంజాబ్రేనాభూషణం శ్రీకోటారెడ్డిని నానా దుర్భాషలాడారు పోలీసుకిప్పినట్లు బెదిరించారు మీద తనను శ్రీ కోటారెడ్డి అరెస్టు చేయబోతున్నారని తెలుస్తున్నది.

సిరిపురం హరిజనుల పంటకు రక్షణ కల్పించాలి

శ్రీ రజబలీ డిమాండ్

ఖమ్మం, డిసెంబరు 8

ఖమ్మంజిల్లా మధిర తాలూకా సిరిపురం గ్రామంలో హరిజనులు వేసుకున్న పంటను భూస్వాములు నాశనంచేయకుండా ప్రభుత్వం వెంటనే తగు రక్షణచర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ రజబలి నేడొక ప్రకటనలో కోరారు.

గ్రామ సమీపాన వేరిదువున్న రెండువందల ఎకరాలలో 200 కుటుంబాలకు చెందిన హరిజనులు వరి, పత్తి, పెసర పంటలను వేసుకున్నారు.

ఈ 200 ఎకరాల భూమి లిప్పు ఇరిగేషన్ క్రింద నీరవంతమయింది గతంలో దీనిని గ్రామ భూస్వాములు ఉపయోగించుకుని అక్షరి రూపాయలు గడించారు.

గ్రామంలో 200 మంది హరిజన కుటుంబాలకు యీ భూములను సంబంధించి పట్టాలివ్వాలనే తలంపులో అప్పటి కలెక్టరీ, రెవెన్యూ అధికారులు హరిజనులచేత నేద్యం చేయించారు హరిజన కోఆపరేటివ్ సొసైటివి కూడా ఏర్పాటుచేశారు.

హరిజనులు 40 ఎకరాలలో వరి మిగతా భూమిలో పెసర, పత్తి పంటలు వేసుకున్నారు అయితే యీ భూమిని హరిజనులకు దక్కనీయకుండా చేయాలనే దుర్బుద్ధితో భూస్వాములు హైద్రాబాద్ యత్నించేసి వేల రూపాయలు ఖర్చుచేశారు హరిజనులను గ్రామంనుండి బహిష్కరించారు. అయినా హరిజనులు లొంగిపోలేదు.

గతంలో హరిజనులకు యీ భూమి కేటాయింపు సమస్య శాసనసభలో వచ్చినపుడు హరిజనులకు భూమి దక్కే విధంగా చేస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

అయితే భూస్వాములు రెవెన్యూ నిబంధనని వెంటపేసుకుని 150 మంది పోలీసుల అండదోవర్చి పత్తి, పెసర పంటలను దోచుకున్నారు

దాదాపు 100 పుట్ల మేరకు అయ్యే వరిని కోసుకు వేండుకు ప్రయత్నిస్తున్నారు. ఈ స్థితిలో రెవెన్యూ అధికారులు నోరు మెదపకపోవటంతో హరిజనులకు దిక్కుతోచటంలేదు.

ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఖండిస్తూ వెంటనే హరిజనులకు పంట, భూములు దక్కే విధంగా చేయాలని తమ ప్రకటనలో శ్రీ రజబలి కోరారు.

భావ సమైక్యతకు దోహదంచేసేవి సాంస్కృతికోత్సవాలు

మంత్రి కృష్ణారావు వెల్లడి

వరంగల్, డిసెంబరు 7

తెలుగు ప్రజల బలగతను, భావసమైక్యతను పెంపొందించుటకు సాంస్కృతికోత్సవాలు సహాయపడతాయని విద్యామంత్రి శ్రీ యం వి. కృష్ణారావు నేడిక్కడ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రాంత అఖిల భారత తెలుగు సాంస్కృతిక కోత్సవాలను ప్రారంభిస్తూ భావసమైక్యతకు భాష ముడివడి వుంటవి అన్నారు.

సాధ్యమైతే, వచ్చే ఉగాదినుండి తెలుగును జిల్లాస్థాయిలో అధికార భాషగా చేయాలని విశ్వాసంవ్యక్తంచేశారు.

ప్రభుత్వ తెలుగు లెక్చరర్ల కొనుగోలుకు ఇంకా 10 లక్షల కేటాయించినట్లు, పైపిస్తులకు పునశ్చరణ కార్యాలు ప్రారంభించబడతాయని తెల్పారు.

రామన్న సంవత్సరాల్లో రాష్ట్రస్థాయిలో తెలుగులోను, ఇంగ్లీషులోను ప్రభుత్వం ఉత్తర్వులు అచ్చువేయబడతాయని, క్రమేపీ ఇంగ్లీషు స్థానంలో తెలుగు ప్రవేశపెట్టబడుతుందని ఆయన తెలిపారు.

కార్మికశాఖ సూచనను ఆమోదించవద్దు

ఆర్.టి.సి. యాజమాన్యానికి శ్రీ రంగారావు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 8

పశ్చిమగోదావరి మజ్దూర్ యూనియన్ గుర్తింపుపై కార్మికశాఖ సూచనలను పాటించవలసిందని ఆర్ టి సి మేనేజ్‌మెంట్‌కు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు విజ్ఞప్తి చేశారు. సికిందరాబాద్‌లోని డిపో కార్మికులు సమ్మెకు దిగి ఆయన ప్రసంగిస్తూ ఈ విజ్ఞప్తి చేశారు. ఆ యూనియన్ సక్రమంగాని, దురుద్దేశపూర్వకంగా ఏర్పడిందని ఆయన అన్నారు

డి ఏ ఎస్సెస్సియేషన్, పిటీ కాంపన్సేటరీ అలవెన్సు యితర డిమాండ్లను గురించి ఎదిరిస్తూ ఒక ఎక్స్‌కూర్షన్ కదుపబడుతుందని ఆశాభావంతో తానున్నానని, లేని పక్షంలో "నిబంధనల మేరకు ఏవి" ఉన్నయో కొనసాగుతుందని చెప్పారు.

ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్ అబ్రహాం అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎం. రామయ్య, ఎం ఎ సుధాన్, కె ఎమ్ పి. రెడ్డి ప్రసంగించారు

కాజ్ నారాయణ్ బహిష్కరణ

పాట్నా, డిసెంబరు 7

భారతీయ లోక్‌దళ్ నాయకులు శ్రీ కాజ్ నారాయణ్ (ఎం.సి.సి) మాజీ రాష్ట్ర మంత్రి బహిష్కరించి తీర్మానాలు ఆమోదించారు.

శ్రీ కాజ్‌నారాయణ్ పిల్లనుండి పాలన్ను చేజుకోనానే అయినను బహిష్కరణ తీర్మానాలు అందచేశారు.

4 కంపెనీలపై గుత్తపెట్టుబడుల కమిషన్ దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

గుత్తపెట్టుబడుల వర్తమాన వ్యాపార విరోధక కమిషన్ అతుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ సీతా-జిగ్జే కంపెనీ, సీదాలు కంపెనీ, మోడి నూలు మిల్లుల వ్యవహారాలను గురించి దర్యాప్తు చేస్తుంది.

వర్తమాన వ్యాపార విరోధక రిజిస్ట్రారీ ఫిర్యాదుపైన కమిషన్ దర్యాప్తు ప్రారంభించింది

రిజిస్ట్రార్ చేసిన ఫిర్యాదు ప్రకారం ఈ కంపెనీలు సల్పుతున్నవి తయారు చేయడానికి పూనుకున్నాయి అతుల్ ప్రొడక్ట్స్, సీదా-జిగ్జే కంపెనీల మధ్య కొన్ని రంగుల ఉత్పత్తి సరఫరాకు సంబంధించిన పొందికం కూడా జరిగింది ఆ మూడు కంపెనీలమధ్య జరిగినపొందికం ప్రకారం సీదాలూ కంపెనీ, మిగతా రెండు కంపెనీలకు సోడియం సల్ఫేట్ సరఫరా చేస్తుంది అదే విధంగా సీదా-జిగ్జే, అతుల్ ప్రొడక్ట్సు కంపెనీలమధ్య జరిగిన సాంకేతిక సహకారానికి సంబంధించిన ఒప్పందం ప్రకారం సీదా కంపెనీ కొన్నిఅదనపు రంగులు ఉత్పత్తికి అతుల్ కంపెనీసాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేస్తుంది.

ఆ ఒప్పందాల ప్రకారం ఈ కంపెనీలు ఈ క్రింది విధంగా పట్టా వ్యాపారాన్ని చేస్తున్నాయని రిజిస్ట్రారు తెలియచేశారు.

ఒప్పందాల క్రింద ఉత్పత్తులను పరిమితం చేయడం, లగ్గించడం, పంపిణీని నిలుపుదల చేయడం జరుగుతున్నదని తెలిపారు,

పోటీ నివారించే నిబంధనలు, షరతుల క్రింద ఇతర పార్టీలకు ఉత్పత్తులను సరఫరా చేయడంపై పరస్పర ఒప్పందం చేసుకొన్నాయని తెలిపాడు.

కొన్ని అద్దకపు రంగులకు సంబంధించి అతుల్ కంపెనికి సాంకేతిక పరిజ్ఞానం అందచేసే షరతుపై సీదా సాంకేతిక పరిజ్ఞానం అందచేయని కొన్ని అద్దకపు రంగులను అతుల్ సరఫరా చేస్తుంది

జె. పి. కి లాఠీదెబ్బ తగల్లేదని గఫూర్

పాట్నా, డిసెంబరు 5

నవంబరు 4 ప్రదర్శన సందర్భంగా పాట్నాలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు లాఠీదెబ్బ తగల్లేదని ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు శాసనసభలో తెలిపారు.

ఆ సమస్యపై ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

అయితే ప్రదర్శనపై వ్యక్తంగా లాఠీ ఛార్జీ జరిపిన విషయం నిజమే అని, శ్రీ జయప్రకాశ్‌కు దెబ్బ

సైప్రస్ విభజనను అంగీకరించబోము

మకారియోస్ స్పష్టీకరణ: దేశ ప్రజల సమైక్యతకు కమ్యూనిస్టుపార్టీ పిలుపు

నికోసియా, డిసెంబరు 7

సైప్రస్ విభజనను ఎట్టి పరిస్థితిలోనూ అంగీకరించేది లేదని ఆర్చిబిషప్ మకారియోస్ నేడిక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో స్పష్టం చేశారు.

జూలై 15 సైనికతిరుగుబాటు తర్వాత మరుసటి నెలలో మాతృదేశం తిరిగి వచ్చిన ఆర్చిబిషప్ వాణి వినేందుకు లక్షన్నరమంది ప్రజానీకం వచ్చారు. ఆయన భవంతి వెలుపలనే సభ జరిగింది.

తన రాకవల్ల దేశంలో రాజ్యాంగ బద్ధత్వం తిరిగి ఏర్పడిందనీ, ఎథేన్స్ పరిష్కారానికి ఉర్కిష్ సైప్రియట్లతో సంప్రదింపులు ప్రారంభిస్తానని చెప్పారు.

ఎన్నికల ద్వారా దేశాధ్యక్షుడైన మకారియోస్ కార్యాలయం కాళ్ళాలకి అధ్యక్షుడు క్లెరిడిస్ యింకా నిర్వహిస్తున్నారు. ఆర్చిబిషప్ నాయకత్వాన ప్రజలంతా సమీకృతం కావాలని క్లెరిడిస్ నేడు పిలుపివ్వాడు.

"సైప్రస్ కుట్రను పాయంచేసిన గ్రీస్ల్లా అక్రమదానం యిస్తానని ఆయన చెప్పారు.

దేశాన్ని గ్రీస్, టర్కిష్ ప్రాంతాలుగా విభజించిపెడదర్ రాజ్యంలో రెంటిని ఉంచేందుకు ఉర్కి వేస్తున్న పథకాలను ఒప్పుకోబోమని చెప్పారు. "ప్రజలు బదిలీగాని సైప్రస్ విభజనగాని జరిపే పరిష్కారాన్ని ఒప్పుకోబోము" అన్నారు. దేశం ఉత్తర ప్రాంతంలో టర్కిష్ దళాల ఆక్రమణను ప్రస్తావిస్తూ "సైనిక దుర్మార్గాలద్వారా ముందే చేసిన నిర్ణయాలకు ఎన్నటికీ తలఒగ్గేదిలేదు" అని నిర్మొహమాటంగా ప్రకటించారు.

మకారియోస్ దేశంలో అడుగు పెట్టకుండా చేస్తామన్న గ్రీక్ సైప్రియట్ పాలిస్టు దళం "ఎవోకా-బ"విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడే దృష్ట్యా ముందుగా గట్టి భద్రతా చర్యలు తీసుకోవడ్డాయి. బారన్ దళాలు, టర్కిష్ సైన్యాలుకూడా సర్వసన్నద్ధంగా ఉన్నాయి. ఇళ్ళకప్పులపై పోలీసులు గస్తీ తిరిగారు.

"ఎవోకా-బి గెరిల్లా లకు మకారియోస్ క్షమాదానం ప్రకటించినవుడు "ఎవోకా సంతకాల్ని శిక్షించండి శిక్షించండి" అంటూ ప్రజలు ఆగ్రహావేశాలతో వినాదాలిచ్చారు. ఆర్చిబిషప్ చేతులు ఊపుతూ "శాంతిపరులారా! శాంతిపరులారా. మీ పాపాలన్నిటికీ పరిహరిస్తున్నాను. క్షమాదానం ఇస్తున్నాను. ఎందుకంటే దానివల్ల మన ప్రజలలో ఐక్యత, సమైక్యత వస్తుందని ఆశిస్తున్నాను".

ఇంతటి బ్రహ్మాండమైన ప్రదర్శనలో నాకు స్వాగతం పలికిన ప్రజలు నా నుండి ఎంతో ఆశిస్తున్నారని తెల్సి వినాశకరమైన టర్కిష్ దురాక్రమణవల్ల వచ్చిపడిన సమస్యల పరిష్కారాన్ని వారు కోరుకున్నాడు" అన్నారు.

"నడవండి ముందుకు, ప్రజలు మీరోసే ఉన్నారు" అని సమీపపు ముక్తకంఠంతో కేకలు పెట్టారు. అంతటి గొప్ప స్వాగతం చూసిన మకారియోస్ కదిలిపోయారు. ప్రసంగం మధ్యలో వారిసారు కన్నీరు కార్చారు. దాలాపార్లు గొంతుగద్గదమయింది.

అఖండ స్వాగతం

ఐదుమాసాల బహిష్కార దేశానికి తిరిగి వచ్చిన ఆర్చిబిషప్ మకారియోస్‌కు వికోసియాలో నేడు రెండు లక్షలమంది ప్రజానీకం అఖండ స్వాగతం పలికారు.

మకారియోస్ తన భవంతి బాల్కనీ నుండి ప్రజలకు కనిపించి చేతులు ఊపారు. అక్కడి చౌకు, చుట్టుపట్ల సందుగొందులన్నీ ప్రజలతో కిటకిటలాడాయి.

అంగడి ముందాయన బ్రిటిష్ పై మారణకాండ స్థావరమైన అక్రోతిరిలో దిగారు. బారన్ శాంతిదళాల దివ్యాటి కమాండరీ, మరో ఇద్దరు అధికారులు మాత్రమే ఆయన వెనుక కలుసుకున్నారు. పేజానగర అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన తర్వాత ఆయన పత్రికల వారితో మాట్లాడారు:

"ఉద్వేగ దృశ్యాలు కలగలిసిపోతున్నాయి. ఆనందంగానే ఉన్నాననుకోండి. కాని అనేక సమస్యలు ఎదురవుతాయనికేమో"అన్నారు.

క్షమాదానంపట్ల వార్తా పిలుపు

సైప్రస్ ప్రజల కెథ్ భద్రతకుతూ "కైరోకరణ"పై "సైప్రస్ శ్రామిక ప్రజల ప్రగతిశీల వార్తా (కమ్యూనిస్టువార్త) కేంద్ర కమిటీ నేడు పిలుపునిచ్చింది.

కైరో తీరాన ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ ఐక్యత అత్యవసరమని కేంద్ర కమిటీ కార్యదర్శి చెప్పారు. "మన లక్ష్యాలను ఆర్చిబిషప్ వాక్ దోహదం చేస్తుంది. అలా తేలిపోకూడదు" అని స్పష్టం చేసింది.

ఆసియా భద్రత

ఎస్. కె. కృష్ణన్ వివరణ

మాస్కో, డిసెంబరు 7

ఆసియా దేశాలమధ్య సహకారాల పరిష్కారానికి కల్పించవలసిన, ఏర్పరచిన ప్రయోజనకరమైన ఆర్థిక సహకారం సూత్రాలపై ఆసియా సమష్టి భద్రతాదళ ఆధారపడి ఉంటుంది భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి శ్రీ ఎస్ కె కృష్ణన్ రెడ్డిగారు అన్నారని టాస్ తెలిపింది.

నక్సా పలువురు వారుదాటుకు వ్యతిరేకంగా ఆసియా ప్రజలు పాల్గొన్నారు. పాల్గొంటున్న ఆసియా భద్రతా లాగన ఎంతో తోడ్పడుతుంది. ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయంసమృద్ధిసాధనకు దోహదం చేస్తుంది అని శ్రీ కృష్ణన్ అన్నారు.

"హిమగిరి"కి అనుమతి

నౌకాదళంలో చేరడానికి

న్యూఢిల్లీ, డిసెంబరు 8

మజగాన్‌డాక్‌లో నిర్మించబడిన యుద్ధనౌక "హిమగిరి"కి భారత నౌకాదళంలో చేరటానికి అనుమతి లభించింది.

శత్రువు దాడులను ఆకాశంలోనూ, నీటిపైనూ, నీటిలోనూ త్రిప్పికొట్ట శక్తిగల అధునాతన అయుధాలు దానికి వున్నాయి.

ప్రసంగంలో ఇటువంటి అయుధాలుగల అత్యంత ఆధునిక నౌకలో యిది ఒకటి

1971 లో జరిగిన యుద్ధం అనుభవాలు, హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళ ఉనికి, యింకా యితర అత్యవసర పరిస్థితుల దృష్ట్యా జలాంతర్గాముల బెడదలను సమర్థవంతంగా ఎదుర్కొనడం తీర ప్రాంత దేశాలకు సమస్య అయికూర్చున్నది. హిమగిరి ఇటువంటి ప్రమాదాలను సమర్థవంతంగా త్రిప్పికొట్టగలదు.

దీని పొడవు 124 మీటర్లు, 17 మంది అధికారులు, 250మంది నావికులు యిందులో వుంటారు. ఇది 3000 టన్నుల నీటిని తొలగిస్తుంది. దీని నిర్మాణానికి మొదటి యుద్ధనౌక ఐ యస్. యస్. నీలగిరి కన్నా రెండు నెలలు ఎక్కువ కాలం పట్టింది. దీని నిర్మాణం 1968 లో ప్రారంభమైంది. 1970 మేలో జలప్రవేశం గావించి పరీక్షలు జరిపారు. 1974 అక్టోబరులో దీని పైనుండి హెలికాప్టర్ రాక పోకలతో సహా అన్ని యుద్ధ విన్యాసాలను పరిక్షించారు

గుంటూరు రికార్డు కార్మికుల సమ్మె

రిక్షా డ్రైవర్ హత్యకు నిరసనగా

గుంటూరు, డిసెంబరు 7

రిక్షా డ్రైవర్ ఇబ్రాహీంను హత్య కు నిరసనగా రిక్షా డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ యిచ్చిన పిలుపు మేరకు పట్టణంలో నేడు రిక్షా కార్మికులంతా సమ్మె చేశారు.

ఆదివారం 11 గంటలకు గాంధీపార్కునుండి ప్రదర్శన జరిగింది. దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలనీ నినాదాలిస్తూ పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకున్నారు. హత్యకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామచంద్రరావు మెమొరాండం ఇచ్చారు. ఈ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామనీ, అడిషనల్ ఎస్.పి కేసును అప్పగించామనీ సూపరింటెండెంట్ తెలిపారు.

సాయంకాలం తిరిగి కార్మికులంతా ప్రదర్శనగా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళారు. పేద రిక్షాకార్మికుడు ఇన్సూరెన్స్‌పట్ల డ్యూటీలో ఉన్న డాక్టర్ నిర్లక్ష్యానికి బలిని ఖండించారు.

వెంటనే ఆ డాక్టర్‌ను సస్పెండ్ చేసి, విచారించి తగు విధంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్. ఎం.ఓ కు మెమొరాండం సమర్పించారు. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు

అనంతరం జరిగిన సమావేశంలో కార్మిక నాయకులు శ్రీయుతులు కనపర్తి నాగయ్య, జి. వి. కృష్ణారావు గోగినేని సూర్యం, కె రామచంద్రరావు ప్రసంగించారు. మెమొరాండం తీసుకునేందుకు అస్పత్రికి రావడానికి నిరాకరించిన ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ వైఖరిని ఖండిస్తూ సమావేశం తీర్మానించింది.

విజయనిర్మలకు సన్మానం

విజయవాడ, డిసెంబరు 7

విజయకృష్ణమూవీస్ 'దేవదాసు' చిత్రం విడుదల సందర్భంగా విజయవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో నిన్న దర్శకురాలు విజయనిర్మలకు ఆమె అభిమానసంఘం వారు సన్మానం చేశారు.

సభలో శ్రీమతివిజయనిర్మల మాట్లాడుతూ 'దేవదాసు'పోటీచిత్రంకాదు 22సంవత్సరాల క్రితంవచ్చినకథే.మళ్ళీ యీతరం కోసం తీశాం.'మీనా' నవలను నవలగా అలాగే శరత్ నవల'దేవదాసు'ను నవలలాగే చిత్రీకరించాను.ప్రేక్షకులఆదరాభిమానాలుమాగొగలంమనే నమ్మకంవుంది అన్నారు. సభకు అధ్యక్షత వహించిన పూర్ణా అధినేత శ్రీ కామరాజు, శ్రీమతి రాధా మురళీధర్, నవయుగ జనరల్ మేనేజర్ శ్రీ కాట్రగడ్డ నరసయ్య, తుర్లపాటి కుటుంబరావు, శ్రీమతి విజయనిర్మల దర్శకత్వ ప్రతిభను ప్రశంసించారు.

ముందుగా తారకరామా సిద్ధారి ప్రైజర్స్ శ్రీ బొమ్మదాలు స్వాగతం చెప్పారు. కుమారి టి. చిన్నతాయి శ్రీమతి విజయనిర్మలను సన్మానించి అసోసియేషన్ తరపున పట్టు చీరను బహూకరించారు.

దేవదాసు నిర్మాత రమానంద్, నిర్వాహకులు రవికుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కుమారి సమత వందన సమర్పణ చేశారు.

ఎవరీపరిశోధకులు? ఏమికథ?

ఇటీవల మద్రాసు నగరంలో ముగ్గురు యువతులు ప్రజాభిప్రాయంసేకరణకై పరిశోధన జరుపుతున్నామంటూ కొన్ని ప్రశ్నలతో జనంవద్దనుండి సమాధానాలు తీసుకుంటున్నారు.

ఆ ప్రశ్నలు అత్యంత గోప్యతమైనవనీ వేరే చెప్పనక్కరలేదు. మీరు ఎవరు? బెంగుళూరులో ఈ పరిశోధన సంస్థ నడుపుతున్నది ఎవరు? మున్నగు ప్రశ్నలు అడిగితే వారు యిచ్చిందంగా ఏమీ చెప్పడంలేదు

గత అయిదు సంవత్సరాలుగా బెంగుళూరు అమెరికా సి. ఐ. ఏ ఏజంట్లు అత్యధికులుగాఉన్న అమెరికా శాంతి దళానికి కేంద్రంగా ఉంది. ఈ యువతులకు నెలకు 300/- యిచ్చే బెంగుళూరు పరిశోధనసంస్థ పిలిచే ప్రమోజనాలకు చెందినవనుకోవడానికి జయప్రకాశ్ ఉద్యమం ప్రభావం దక్షిణాదిపై ఎలావుందో తమ పరిశీలన జరుపుతున్నారని అనడానికి అనేక ఆధారాలున్నాయి. పరిశోధకుల పేరుతో, విద్యార్థుల పేరుతో ఏరు యిట్టి ప్రజాభిప్రాయ సేకరణ దరఖాస్తులపంపి తమ కార్యకలాపాలను సాగించుతున్నారు

— బ్లిట్జ్ (నవంబరు 30) సౌజన్యంతో.

బి. యల్. డి. సమావేశం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 7

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ వెంటనే నిర్మించాలన్న ఆందోళనను అవకాశంగా తీసుకొని అణగిపోయిన ప్రత్యేకవాద శక్తులు తిరిగి రంగంలోనికి ప్రవేశించుటకు తీవ్రంగాప్రయత్నిస్తున్నవి.

విశాఖపట్టణంలో వెంటనే ఉక్కుఫ్యాక్టరీ స్థాపించాలని కోరుతూ విద్యార్థులు, యువతులు ఆందోళన చేస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకొని ధారతియ లోక్‌దళ్ పేరుతో ఈనెల 4 వ తేదీ సాయంత్రం ఆనందభవన్ వద్ద 5 వ లైన్ వద్ద రాంపోస్ హోటలు ముందు రాత్రి 7 గంటలకు పెద్ద ఎత్తున కరపత్రాలు పంచి బహిరంగసభ ఏర్పాటుచేశారు. సభకు శ్రీ యస్. వి. యల్. నరసింహారావు కొండేపు. స్వతంత్రపార్టీ నాయకులు ఇనుముపాటి గోవిందరావు మరికొంతసేపు అధ్యక్షత వహించారు.

ఉపన్యాసాలిస్తూ:

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ నాయకులు శ్రీ గొట్టు అన్నన్న ఈ సభలో ప్రసంగిస్తూ "ఆంధ్ర రాష్ట్రం విడిపోవిదే విశాఖ ఉక్కుఫ్యాక్టరీదాడు" అని తేల్చివేశారు.

కేంద్ర ప్రభుత్వంగాని,ఆంధ్ర ప్రభుత్వంగాని చేసిన వాగ్దానాలు అమలు జరుపుతారనుకోవటం మనల్ని మనం మోసం చేసుకోవటమేనని అన్నారు.

ఆంధ్ర ప్రజలు జయప్రకాశ్ నడుపుతున్న పోరాట ఉద్యమం వెంటనే ఉద్యమానికి సహాయత్తంకావిదే ఉక్కుఫ్యాక్టరీ రాదు అని అన్నారు.

శ్రీ అన్నన్న జయప్రకాశ్ నడుపుతున్న ఉద్యమం న్యాయానికి, ధర్మానికి కట్టుబడిన పుద్యమమని ప్రకటించారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమ విద్యార్థి నాయకులలో ఒకరు అయిన డాక్టర్ యలమంచిలి దాజి మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను మీహాయలో అవినీతి,అంతగొందితనం ఆశ్రితపక్ష పాలకుల వ్యతిరేకంగాఉద్యమం నడుపుతున్నారని, శ్రీ రించారు. శ్రీ శివాజి తమ్మవసంగం కొనసాగిస్తూ ఆంధ్రప్రాంతం విడిపోవనిదే అభివృద్ధి జరగదు అని అన్నారు.

శ్రీ వడ్డే శోభనాద్రేశ్వరరావు మాట్లాడుతూ "బూజుపట్టిపోయిన మార్క్సిజాన్ని" అడుపులేని వ్యవ్వా వ్యాపారాన్ని అపుటకు భారతీయ లోక్ దళ్ పార్టీ ఏర్పడినదని అన్నారు.

దరల పెరుగుదలకు కారణాలను శ్రీ శోభనాద్రేశ్వరరావు చెబుతూ "భారీ పరిశ్రమల నిర్మాణం, కాల్వలు, ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ప్రభుత్వ నిర్లక్ష్యమని, వైనాలో జరుగుతున్నట్లు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు పూనుకుంటేనేకాని దరలు తగ్గవు" అన్నారు.

పార్లమెంటులో సత్యాగ్రహానికి డి.ఎం.కె. విముఖత

మదురై, డిసెంబరు 7

పార్లమెంటులో జరుగనున్న సత్యాగ్రహంలో డి. యం. కె చేరబోదని నేడు ఇక్కడ తమిళనాడు ముఖ్యమంత్రి, డి ఎం. కె. అధ్యక్షులైన శ్రీ కరుణానిధి అన్నారు.

దిగుమతి లైసెన్సుల రుంగోణంపై సిబిఐ నివేదికను పార్లమెంటుకు సమర్పించటానికి అంగీకరించనని ప్రభుత్వ వైఖరి కూడా తమకు అంగీకారంకానది ఆయన అన్నారు.

ఇక్కడ సమావేశమైన డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ నిర్ణయాలను వివరిస్తూ వేతన స్తంభనను తక్షణమే ఉపసంహరించాలని కౌన్సిల్ తీర్మానించిందని ఆయన అన్నారు.

రాజకీయ పార్టీలను కంపెనీల విరాళాలపై మీ అభిప్రాయ మేమని అడగ్గా ఎన్నికలకు కంపెనీల నిధులను డి.ఎం.కె అంగీకరించదని ఆయన అన్నారు.

బ్రిటన్‌కు భారత్ ఆందోళన

లండన్, డిసెంబరు 7

డిగోగార్షియాలో అమెరికా సైనిక స్థావర విస్తరణ ప్రతిపాదనను ఆమోదించడంవల్ల బ్రిటన్‌కు భారత్ తన ఆందోళన వ్యక్తంచేసింది.

లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ బి. కె. నెహ్రూ యిటీవల బ్రిటన్ ప్రధాని విల్సన్‌ను కలసిన సందర్భంగా భారత ఆందోళనను తెలియచేశారు.

డిగోగార్షియా దీవిని అణు స్థావరంగా మార్చే ఉద్దేశంతమకుకాని, అమెరికాకుకాని లేదని విల్సన్ "హామీ" యిచ్చినట్లు తెలుస్తున్నదని పి. టి. ఐ కథనం.

సాహిత్య గోష్ఠి

విజయవాడ, డిసెంబరు 8

కవిసమ్రాట్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి అధ్యక్షతన విజయవాడలో డాక్టర్ కళపతి చికిత్సాలయంలో సాహిత్యగోష్ఠి యీనెల 3 వ తేదీన జరిగింది.

డాక్టర్ ప్రకాశరావుగారి తవతవి శాస్త్రాన్ని "తెలుగువారుకథల తీరు తెన్నులు" గూర్చి వివరించారు.

అరవదాకిరీయని పేరుగా పేర్కొనబడే అరవదాకిరి లేక పెట్టి దాకిరి విశ్లేషణకుగాను కలిపించబడిన అడువు దాకిరీ గాదని, అడువు దాకిరీ యని అడువు అంటే పాదములనీ,పాదములవద్దనివని అరవదాకిరీగా మారిందని చెప్పారు. వనిజేసే వారుగా అరవలు కీర్తించబడినారుగనుక వని చేయని పోటికొళ్ళరాయుళ్ళు ద్వేషంతో అరవదాకిరీగా మార్చారని అన్నారు. పితలాటకం అంటే సంతన, దగా అనే పేర్కొనబడుతున్నదని,అపార్థంపితలాటకం-ఇత్తడిని బంగారుగా బలామణీచేసే దుండగీడుల తర్యలను తెల్పునది "పితలాటకం" అయిందనీ, అలాగే ఆనకట్ట వదం ఆనికట్ అను ఇంగ్లీషు పలుకుబడినుండి వచ్చినదిగాదనీ కట్టలు కట్టడాలు కట్టుటకు ముందు దైవార్చనచేసే వారి అజ్ఞగా కట్టకడుతున్నామని తెల్పునదియనీ. ఆన అంటే అజ్ఞయని దైవాజ్ఞగా కట్టినదని తెలియపడ్డునదే "ఆనకట్ట"యని వివరించారు.

సంస్కృత పదాలు తమ విశిష్టార్థాన్ని కోల్పోయి, యే విధంగా తెలుగుకరణం పొందించుకున్నదీ - ముష్టి, మర్యాది, గౌరవం, ఆదరం, అదాయం మున్నగు పదాల తీరును వివరించారు. అల్లాటప్పు, కజ్జాకోర్, బటాచోర్, జుగడ, పన్నె, ఖీమా, రింకుబరాట్టం, ఉచాలు, గడపిరి, పట్టనిలువు మున్నగు మూడు వందలమాటల విశిష్టార్థాన్ని వివరించారు అధ్యక్షులు శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి, కమలాకర వెంకట్రావు, తాండవకృష్ణ, వెంకటరమణ శాస్త్రిలు ఈ వివరణలు చాలా బాగున్నవని యింతవరకు యిట్టి అర్థాలు ఎవరూ చెప్పలేదనీ, యిది తెలుగు సాహిత్యానికి వెలలేని ఆభరణం కాగలదని శ్లాఘించారు. రచన కొనసాగించవలసిందిగా శ్రీ కళపతిని కోరారు.

చక్కెర పరిశ్రమ జాతీయానికై 257 మంది యం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 7

చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని 257 మంది కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్లమెంటుసభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు యిక్కడి ఒక మెమొరాండం సమర్పించారు

వందదాకా అధివేతలు దోపిడీ నుండి కార్మికులను, చెరుకురైతులను, వినియోగదారులను రక్షించటానికి ఈ తర్యు అవసరమని వారు పేర్కొన్నారు.

చక్కెర పరిశ్రమను లాభాలను అదుపుచేసే యంత్రాంగమంతా విఫలమైందని వారు పేర్కొన్నారు.

గత సంవత్సరం చక్కెర ఉత్పత్తి కేవలం 32 లక్షల టన్నులు కాగా, పరిశ్రమాధిపతులు రు. 172 కోట్లు సంపాదించారనీ, చక్కెర ఉత్పత్తి అంతకు ముందు సంవత్సరంకన్నా చాలా తక్కువనీ వారు తెలిపారు

చెరకు రైతుల గిట్టుబాటు ధరకూ, చక్కెర ఉత్పత్తి హెచ్చింపుకూ, సరుమతి మార్కెటు అభివృద్ధికాగాను చక్కెర పరిశ్రమను పూర్తిగా పునర్వ్యవస్థీకరించడం అవసరమని మెమొరాండంలో తెలిపారు.

ఈ మెమొరాండంపై శ్రీయుతులు జెండా సింగ్, కృష్ణకాంత్, భగవత్ ఝా ఆజాద్ (అంతా కాంగ్రెస్) యస్ యం బెనర్జీ (కమ్యూనిస్టులు) లతో సహా 257 మంది సంతకాలు చేశారని పత్రికల వారికి ప్రేమ్‌పాల్‌కపూర్ (కాంగ్రెసేయం పి.) తెలియచేశారు.

యుంత్రాల అదుగుదల క్రింద తీసుకునే 10 రాతం పెట్టుబడుకూడా, పాతపరికరాలను కొనగలంగంగ ఈ పరిశ్రమాధిపతులు అడిగారు అంతేకాదు నష్టజాతీయలుగా కూడా బుకాయిస్తూనే తక్కువ అమ్మబడ్డారనూ, చెరకు రైతులను చెరకుధర చెల్లింపును వంచనకాలం తరబడి నాయిదా వేస్తూ పరిశ్రమాధిపతులు ఎంతో కాటేశారు మొత్తంమీద వీరి ఉద్దేశం అత్యధికలాభార్జనేనని వారు స్పష్టంచేశారు.

పీలూమోడీచర్చలు

బి. ఎల్. డి. తో విలీనంపై

బెంగుళూరు, డిసెంబరు 7

బి ఎల్. డి తో విలీనం సమస్యపై జనసంఘ్, సిండికేట్ నాయకులతో జరిపిన చర్చలు ఏమంత ప్రోత్సాహకరంగాలేవని బి. యల్. డి. ప్రధానకార్యదర్శి శ్రీ పీలూ మోడి నేడిక్కడ విలేకరులతో అన్నారు.

"దేశంలో రెండు పార్టీల విధానాన్ని స్థాపించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే బి. యల్. డి. ఎర్పాటు ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని శ్రీమతిగాంధీ 1976 లో మధ్యంతర ఎన్నికలు జరపాలనుకొంటున్నారన్నారు

జె. పి. "సలహా"

గాజాపూర్, డిసెంబరు 7

"రాష్ట్రంలో ఏర్పినుండు ప్రజలు కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడి "సలహా" యిచ్చారు.

సెప్రస్‌లో ఐరాస దళాల పొడిగింపు

ఐరాస, డిసెంబరు 8

సైప్రస్‌లో ఐరాస శాంతి పర్యవేక్షక దళాలను మరో ఆరు నెలల పాటు పొడిగించాలని ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ సిఫార్సుచేసే అవకాశం మున్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

భద్రతాసమితి వచ్చే శుక్రవారం ఈ సమస్యపై చర్చించేందుకు సమావేశం కానున్నది.

పీనోచెట్ పెరూ ప్రయాణం రద్దు

శాంటియాగో డిసెంబరు 7

పెరూ 150 వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలకు హాజరయేందుకు బయలుదేరిన చిలీ సైనిక నియంత జనరల్ అగస్టోపినోచెట్ ఈ విషయం క్షణంలో ప్రయాణం రద్దుచేసుకున్నాడు. రూంలో పడిపోయి మంత్రి రాల్ రోవా ఉత్సవాలకు రావచ్చునని తెలియచేశారు పినోచెట్ అకస్మికంగా ఈ నిర్ణయం తీసుకున్నారు

మానభంగం నేరంపై 7 సం॥ కఠిన శిక్ష

విజయవాడ, డిసెంబరు 7

ఛత్రపతి యువకులను మానభంగం చేసిన నేరంపై షేక్ మొహిద్దీన్, వరీదు సుబ్బారావు, సుబ్బారావులకు ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ శ్రీ పి.శ్యామ్‌సుందర్ ఒక్కొక్కరికి 9 సంవత్సరాల కఠిన శిక్ష విధించారు

నడమంత్రపు గత సంవత్సరం డిసెంబరులో యిద్దరు యువకులను మానభంగం చేశారు. యస్ ఐ శ్రీ యం బి. సింగ్ శ్రీ వెంకటేశ్వరరెడ్డి దర్యాప్తు చేశారు

ఈ కేసులో ముద్దాయిలైన షేక్ మొహిద్దీన్, వరీదు సుబ్బారావులను ఆరు డి. పి. సిలు అపి అభియోగం చేసిన నేరంపై యిటీవల రెండు సంవత్సరాల కఠిన శిక్ష విధింపబడింది.

ఆడిటోరియానికి లాటరీ నిధులు

విజయవాడ, డిసెంబరు 7

తుమ్మలపల్లి ఆడిటోరియం నిర్మాణాన్ని పూర్తి చేయటానికి రు. 10లక్షలను ప్రభుత్వ లాటరీలనుండి సేకరించనున్నట్లు రాష్ట్ర న్యాయశాఖమంత్రి శ్రీ అనీస్‌పాషా నేడిక్కడ ప్రకటించారు.

విజయవాడ సోషల్ క్లబ్ అండ్ లిటరేరీ సొసైటి వజ్రోత్సవ సందర్భంగా రు. 10 వేల వ్యయంతో నిర్మించబడిన శ్రీ మానవల్లి వెంకటశ్రీరామమూర్తి, వెంకటరాధాకృష్ణమూర్తి ఓపెన్ థియేటరుకు శ్రీ పాషా ప్రారంభోత్సవం చేశారు.

స్టేడియం నిర్మాణానికై ప్రభుత్వ లాటరీ ద్వారా లభించేఆదాయంనుండి కేటాయించటానికి ముఖ్యమంత్రి అంగీకరించారని శ్రీ పాషా చెప్పారు.

విజయవాడ సబ్ జైలును అప్‌గ్రేడ్ చేసి, జైలుకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు.

రు. 5 లక్షల వ్యయంతో ఏలూరుకోడ్డును "అందంగా తీర్చిదిద్ద నున్నట్లు" ఆయన ప్రకటించారు.

కాసనసభ్యులు శ్రీ డి. రామారావు అధ్యక్షత వహించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీయం. వెంకట రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

కబ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కాకరపర్తి వెంకటరత్నం స్వాగతం చెప్పారు. (పి.పి.)

యూరప్ భద్రతా మహాసభపై

సోవియట్ ప్రతిపాదన; ఫ్రాన్స్ అంగీకారం

పారిస్, డిసెంబర్ 7

వచ్చే వసంతంలో యూరప్ భద్రతా మహాసభ ముగింపులో 35 మంది దేశాధినేతలు శిఖరాగ్ర సభ జరగాలన్న సోవియట్ ప్రతిపాదనను ఫ్రాన్స్ అంగీకరించింది

ఫ్రాన్స్ అధ్యక్షుడు గిస్కార్డ్ డి ఎస్టాంగ్‌తో మూడురోజుల చర్చల అనంతరం బోరిస్ పోనమరేవ్ నేడిక్కడి ఓర్లే విమానాశ్రయం నుండి బయల్దేరి మాస్కో చేరుకున్నారు

"యూరప్ భద్రతా మహాసభను సత్వరమే ముగించి, శిఖరాగ్రస్థాయిలో తుది పత్రాలపై సంతకాలు చేసేందుకు మూడవ దశ చర్చలు సాగించేందుకు మంచి ప్రాతిపదిక సృష్టించబడింది" అని రెండుదేశాల సంయుక్త ప్రకటన తెలిపింది.

త్వరలో జెనీవా మహాసభ

పశ్చిమాసియా పరిస్థితివల్ల "తీవ్రప్రమాదాలున్నాయనీ ఈ విషయమై జెనీవా శాంతి మహాసభను వెంటనే ఏర్పాటు చేయాలనీ సంయుక్త ప్రకటన కోరింది

అక్రమిత అరబ్ ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ ఉపసంహరించుకోవాలనీ, ఆ ప్రాంతంలో అన్ని దేశాలూ గుర్తించబడిన భద్రమైన సరిహద్దులలో జీవించేందుకు హక్కుండనీ తెలిపింది.

వియత్నాంపై పారిస్ శాంతి ఒప్పందాన్ని, భచ్చితంగా అమలు చేయాలని బ్రెజ్నెవ్, గిస్కార్డ్ తెలిపారు లావోస్ జాతీయ ఐక్యత, శాంతి పునరుద్ధరణవల్ల హర్షం వెలిబుచ్చారు. కాంబోడియా ప్రజలు ఎలాంటి విదేశీ జోక్యమూ లేకుండా తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలన్నారు.

నేటి ఉభయం వారిద్దరూ 45 నిముషాల పాటు తుది సమావేశం జరిపారు. ఇక్కడికి 32 కిలోమీటర్ల దూరాన ఉన్న రెంబొలెట్ వద్ద దారిద్రాత్మక భవంతిలో వారు చర్చించారు. అనంతరం బ్రెజ్నెవ్ పత్రికలవారితో మాట్లాడారు. "నా పర్యటనవల్ల ఎంతో సంతోషిస్తున్నాను. పూర్తి సంతృప్తితో ఇక్కడి నుండి వెళ్తున్నాం అనేక సమస్యలపై ఒప్పందం కుదిరింది" అన్నారు.

వచ్చే ఏడాది సోవియట్‌లో పర్యటనకు బ్రెజ్నెవ్ అందించిన ఆహ్వానాన్ని గిస్కార్డ్ అంగీకరించారు.

మూడు రోజుల చర్చల సందర్భంగా ఇరువైపుల ఆర్థిక ఒప్పందంపై ఇద్దరు నాయకులూ సంతకాలుచేశారు. రెండు దేశాలమధ్య ఇంత పెద్ద ఒప్పందం చరిత్రలో జరగలేదు.

వచ్చేనెలలో హెల్సింకీలో జరిగే యూరప్ భద్రతా మహాసభ ముగింపు విషయమై రెండు దేశాల సైనికాధి సంయుక్త ప్రకటనలో నేడు వెల్లడించవచ్చునని ఫ్రెంచి అధ్యక్షుడు ప్రతినిధి చెప్పారు. మహాసభ విషయమై జెనీవాలో మంచి పురోగతి జరిగిందన్నారు. తూర్పు పశ్చిమ దేశాల మధ్య మానవ సంబంధాల సమస్య ప్రాధాన్యతకు సరిపడ్డాలు ముఖ్యంగా చెప్పారు. (పి.పి.)

అడిటోరియానికి లాటరీ నిధులు

విజయవాడ, డిసెంబర్ 7

తుమ్మలపల్లి ఆడిటోరియం నిర్మాణాన్ని పూర్తి చేయటానికి రు. 10లక్షలను ప్రభుత్వ లాటరీలనుండి సేకరించనున్నట్లు రాష్ట్ర న్యాయశాఖమంత్రి శ్రీ అనీస్‌పాషా నేడిక్కడ ప్రకటించారు.

విజయవాడ సోషల్ క్లబ్ అండ్ లిటరేరీ సొసైటి వజ్రోత్సవ సందర్భంగా

విద్యానిర్వహణకు నూరుశాతం ప్రభుత్వగ్రాంటు

మునిసిపల్ విద్యారంగంలో అపూర్వ ఘట్టం

ఆంధ్ర ప్రాంతంలో మున్సిపాలిటీలు నిర్వహిస్తున్న ప్రాథమిక, సెకండరీ పాఠశాలలన్నిటికి నూరు శాతం విద్యాగ్రాంటు 1975 జనవరినుండి అమల్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఇందుకై ఉపాధ్యాయలోకం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఎంతోకాలంగా ఆందోళనచేస్తూ వచ్చింది. విద్యారంగాన్ని నిర్వహిస్తున్న పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు, ఎయిడెడ్ సంస్థలకు పూర్తి విద్యావ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తూ మున్సిపాలిటీలకు ఆదిగంగా యివ్వకపోవటం అనుచితమని వలవర్యాయాలు తీర్మానాలు, విజ్ఞప్తులు ఆందోళనలద్వారా ప్రభుత్వ దృష్టికి తేవటం జరిగింది.

కొన్ని దుర్ఘటనలు

మున్సిపాలిటీలలో తగినంత ఆర్థిక వనరులు లేక ఉపాధ్యాయుల జీతాలు నెలతరబడి బకాయిలు పడుతూండటం తటస్థించింది. ప్రభుత్వం త్వరిత గతిని నిర్ణయాలు చేయకపోవటంతో ఉపాధ్యాయులు అనేక దురవస్థలకు లోనుకావలసి వచ్చింది. చివరకు అప్పులు కూడ పుట్టక వస్తులుండటం తటస్థించింది. మరికేవలమున్సిపాలిటీలైన పామర్రుకోట, నర్సాపురం, పెద్దాపురం, అమలాపురం, కదిరి, ఆకోవి, రాయదుర్గం, ధర్మవరం, హిందూపురం, గూడూరులాంటి మున్సిపాలిటీలలో అనేక జీతర్లకు జీతాలు చెల్లించటం తమవల్ల నేకాదని మునిసిపల్ కౌన్సిళ్ళు ప్రభుత్వానికి విన్నపాలు పంపాయి. రాయదుర్గం, నర్సాపురం, పామర్రుకోట వగైరాలు కొన్ని మున్సిపాలిటీలు స్కూళ్ళు విరవరికంగా మూతపడేస్తామని తీర్మానాలు పంపినవి.

పామర్రుకోట, గూడూరులలో ఉపాధ్యాయులు నీరుసెంటెంట విద్యాధికారికు ఉపక్రమించాల్సి వచ్చింది. ఇంకా ఎన్నో భరించరాని కష్టాలకు ఉపాధ్యాయులు గురికావలసి వచ్చింది. కదిరి మునిసిపల్ టీచర్ శ్రీమతి లాగమ్మ అకాల మరణానికు, అప్పుల వత్తిడి, వేదనలు భరించలేక అనుకుంటా దానికి. నర్సాపురం, పామర్రుకోట టీచర్లు సమ్మెలు, నిరాహార వ్రతాలు జరిపారు.

ఫెడరేషన్ కృషి

ఈపరిస్థితులలో మున్సిపాలిటీలకు 100% విద్యా గ్రాంట్లు యివ్వాలని ఫెడరేషన్ 1969 జూన్ 21 తేదీనాడే తొలి పాలిగా తీర్మానిస్తూ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది 1970 డిసెంబరు 15 న ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ యూనియన్, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషనుల సంయుక్త ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాపితంగా మునిసిపల్ పట్టణాలలో ఉపాధ్యాయుల కొట్కులదినం జరిపాయి. విజ్ఞప్తిపత్రాలు, టెలిగ్రాములు తీర్మానాలు పంపి ప్రభుత్వవృష్టికి తెచ్చారు. ఆనాటి బహిరంగసభల్లో పాల్గొన్న ప్రముఖులు, విద్యావేత్తలు అధికారులు అనేకులు అందరూ తమ సానుభూతిని వ్యక్తంచేస్తూ యీ డిమాండును ఉద్ఘాటించారు.

నరసింహం కమిటీ

పీదన్నటి పరిణామంగా మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితుల పరిశీలనకై నియమింపబడిన సి. నరసింహం కమిటీ పరిశీలనానంతరం మున్సిపల్ విద్యాసంస్థలలో నిర్వహణ తీరుతెన్నులనుకూడా చేపట్టి ప్రభుత్వం మెమొరాండం నెం. 6850-H 1-70.2 తేది 12-1.71 గల ఉత్తర్వును జారీచేస్తూ ఆదేశాలిచ్చింది.

ఆకమిటీ ముఖ్యమైన మున్సిపాలిటీలను దర్శించి తమ నివేదిక 7 వ అధ్యాయంలో మున్సిపాలిటీలలో ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో అయ్యే విద్యావ్యయాన్నంతా ప్రభుత్వమే భరించాలని నిర్ద్వంద్వంగా సిఫారసు చేసింది.

కాని మున్సిపాలిటీలు విద్యాసంస్థలను సక్రమంగా నిర్వహించటం లేదని ఒకే చోట ఉపాధ్యాయుడు చిరకాలం ఉండటం సుంచిదికాదని అనాటి మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ మాజేటి కాశీరావు ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రభుత్వమే మున్సిపల్ స్కూళ్ళను స్వాధీనం చేసుకోబోతున్నదని ప్రకటించారు. అంతేకాకుండా కొంతమంది టీచర్లను నిపుణతా రహితంగా వసరాపించు తర్వగా దూర ప్రాంత మున్సిపాలిటీలకు బదిలీలు చేశారు. బదిలీలు ఆపుచేయటకు తగిన కార్యక్రమం తీసుకున్నాము. యథా స్థితిని పరిరక్షించాలని ఆందోళన చేశాం. అవసరమైన చోట్ల కోర్టులకు కూడా వెళ్ళి బదిలీలను ఆపుకున్నాం.

ప్రభుత్వ స్వాధీనం వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతాయని, సీనియారిటీ, ప్రమోషన్, కన్వర్షన్ వగైరాలలో అనేక అవరోధాలు ఏర్పడతాయనీ ఏ మున్సిపాలిటీకి ఆ మున్సిపాలిటీకానే టీచర్లను ఉంచి 100% విద్యాగ్రాంటు ప్రభుత్వం యివ్వాలని అన్ని చేసికిమెంట్లను రద్దుపరచి ఒకే ఒక "ఎడ్యూకేషన్"లను విద్యా సంస్థలను అప్పజెప్పి పర్యంతం ప్రస్తుత పద్ధతే కొనసాగాలని విజ్ఞప్తిచేశాం.

కొన్ని సంఘాలు దూరం జీతాలు లేని నిర్వహణ పద్ధతుల్లో పనికి పేపారిప్రభుత్వ స్వాధీనం రావాలని కోరినవి.

ప్రభుత్వ తదనంతర

ఈ దశలో అప్పటికున్న ప్రభుత్వం శాస్త్రీయంగా 84 లక్షల విద్యాగ్రాంటును వివిధ మున్సిపాలిటీలకు నిధులను చేసింది. కాని ఆ గ్రాంటుకూడా వినియోగించుకోటానికి అనేక సాంకేతిక అవరోధాలు ఏర్పడి కొన్నిచోట్ల ఆ గ్రాంటు వినియోగపడకుండా పోయింది.

ఉద్యమాలనపళ్లో ప్రతినిధులు తమ సమస్యలను ప్రభుత్వదృష్టికితెచ్చారు. వాయిదా తీర్మానాలు ప్రతిపాదించారు 100% గ్రాంటు యివ్వటానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక వనరులు చక్కబడినప్పుడే యీ పని జరుగుతుందని ప్రకటించింది ఈ లోగా 1974.75 విద్యాసంవత్సరంలో దశలవారీగా సెకండరీ స్కూళ్ళను ప్రభుత్వ నిర్వహణ క్రిందికి తీసుకోవటం ప్రకటించింది

ప్రభుత్వం తమ వైఖరిని నిర్ద్వంద్వంగా ప్రకటించక ఉపసంహారతత్వాన్ని ప్రదర్శించటం ఉపాధ్యాయుల్లో ఆశాంతిని ఆందోళనను కలుగజేసింది.

సెమినార్

1974 మార్చిలో జరిగిన విద్యా సెమినారులో యీ సమయం ప్రస్తావన వచ్చింది 100% విద్యాగ్రాంటు యివ్వాలని ఫెడరేషన్ ఎన్నటియు ఈ డిమాండును ప్రభుత్వంముందుంచాయి కాని ప్రభుత్వం అప్పట్లో తమ వైఖరిని ఇదమిద్ధమని తేల్చలేకపోయింది.

ఈ లోగా సామర్లకోట, నర్సాపురంవగైరా 12 మరి బీదమున్సిపాలిటీలలో పరిస్థితులు విషమించాయి. 8నుండి 12 నెలలవరకు టీచర్ల జీతాలు చెల్లించని దుస్థితి కలిగింది. ఈ మున్సిపాలిటీలకైనా వెంటనే అవసరమైన గ్రాంట్లు విడుదల చేయాలని ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ పట్టుపట్టింది. శాసనసభ ప్రతిపక్షనాయకులు శ్రీయుతులు వేమూరి పల్లి శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ మరికొందరు యీ సమయం ముఖ్యమంత్రి, విద్యామంత్రులదృష్టికితెస్తూవచ్చారు. ప్రభుత్వం పరిస్థితులు గమనించి పని ఆర్థిక దూపాయలు విడుదల చేసింది. అయినా సమస్య పరిష్కరించవలసినదే నాటికి మరల యదాస్థితి ఏర్పడింది. ఫెడరేషను ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది. మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితులు తెలియజెయాలని ప్రభుత్వం జిల్లాకలెక్టర్లను కోరింది ఫెడరేషన్ మునిసిపల్ కమిషనరు, కలెక్టర్లను ఉత్తరాలు వ్రాసింది. కలెక్టర్ల రిపోర్టులు అందిన మీద ప్రభుత్వం పరిశీలించింది.

ఈ పరిస్థితుల్లో యీనాడు అన్ని మున్సిపాలిటీలు 100% విద్యాగ్రాంటును 1975 జనవరి నుండి విడుదల చేస్తూ ప్రభుత్వ నిర్ణయం వెలువడింది.

ఆలస్యంగానైనా ప్రభుత్వం యొక్క ఈ సముచిత నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆహ్వానిస్తున్నది, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నది.

ప్రభుత్వ కర్తవ్యం

1. ఈవిద్యావిధులు మున్సిపల్‌కౌన్సిల్స్ అన్యథా వినియోగించి టీచర్ల జీతాలు బకాయి పెట్టకుండా యిచ్చింది పేస్టేపరిస్థితులు గత అనుభవాలదృష్ట్యా కలుగుతుంది అట్టిది ఏర్పడకుండా ప్రభుత్వం తగుచర్యలుతీసుకోవాలి. పంచాయతిసమితిలు, జిల్లాపరిషత్తుల్లో మాదిరి విద్యా విధులు డైవర్టు చేయబడకుండా టీచర్ల జీతాలు, అద్దెలు, కంటింజెన్సీలు, గృహ నిర్మాణాలు, మరమత్తులు మొదలుగాగల విడివిడి వద్దుక్రింద గ్రాంట్లు విడుదల చేస్తూ ఏ వద్దుక్రింద మొత్తాలు ఆ వద్దుకే వినియోగించబడు విధంగా అదేశాలివ్వాలి.

2. 1975 జనవరి ముందు కాలంలో నిధుల కొరతమూలంగా జీతాలుచెల్లించబడని మున్సిపాలిటీలకు స్టేటుమెంట్లు తెప్పించుకుని తగిన గ్రాంటు విడుదలచేసి టీచర్ల జీతాలు బకాయిలు పూర్తిగా చెల్లించే ఏర్పాటుచేసి యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.

3. ఉపాధ్యాయేతర సిబ్బంది, కండక్టర్లు, కంటింజెంటు పార్టుటైం ఉద్యోగులు వగయిరాల సర్వీసులు క్రమబద్ధంచేసి వారి ఉద్యోగ భద్రతతోపాటు వారికి క్రమంగా జీతాలు అందే ఏర్పాటుచేయాలి.

వార్తలు

ఆర్.టి.సి.బస్టాండు అవశ్యకత

మహాశయా,

తూర్పు గోదావరిజిల్లా జొన్నాడ 8000 జనాభా కలిగి జాతీయ రహదారికి, రాజమండ్రి, రాజోలు, విజయవాడపోవు జంక్షన్‌కు 3 ఫర్లాంగులు దూరంలోవున్నది కాని ఆ జంక్షన్‌లో పైగ్రామేతర బస్సులు మాత్రమే ఆగుతాయి. ప్రతి రోజు అనేక ఆర్. టి. సి. బస్సులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను ఈ జంక్షన్ గుండా పోతున్నా ఒక బస్సుకూడా ఎంతమంది ప్రయాణీకులు వేచి వున్నా ఆగదు. జొన్నాడ, చుట్టుప్రక్కల గ్రామాలైన మూలస్థానం, పాపెళ్ళ, నరాజుపేట, నర్సిపూడి మున్నగు గ్రామాలలోని ప్రజలు దూర ప్రయాణాలు చేయాలంటే మూలస్థానంలో వున్న ఆటోమాత్రమే. 4 మైళ్ళలోవున్న రావులపాలెంనాని వెళ్ళవలసివుంటే అంతమారం వెళ్ళినప్పటికి, ఒక్కొక్కసారి బస్సులో ఖాళీలేక విసారో తిరిగి రావలసివస్తోంది. ఈ విధంగా దూరప్రాంతాలకువెళ్ళే ప్రయాణీకులకు చాలాఇబ్బంది కలుగుతోంది అటోమాత్రం కంటే కూడా జొన్నాడ జంక్షనులో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుంటుంది.

అనేక వ్యాయములు "రిక్వెస్టు స్టాపు" అయినా ఏర్పాటు చెయ్యవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా, ప్రయోజనం శూన్యం

అందుచేత జొన్నాడలో వెంటనే ఆర్.టి.సి. బస్సుస్టాండు ఏర్పాటుచెయ్యవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు

కాడి రామకృష్ణారెడ్డి, బి ఇ.
జొన్నాడ, తూర్పుగోదావరిజిల్లా

రు. 45 కొట్లతో పోలేరు నీటి పారుదల పునరావాస ప్రాజెక్టు

విజయవాడ, డిసెంబరు 7

కోరాపుట్ జిల్లాలో రు.45 కోట్ల ఖర్చుతో పోలేరు నీటిపారుదల, పునరావాస ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం అమలుజరుపుతుందని అధికారయంత్రంగా తెలుస్తోంది.

ప్రాజెక్టు పూర్తి అయితే 1,50,000 ఎకరాలకు నీటిపారుదల, తూర్పు పాకిస్తాన్ వచ్చిన 11000 కుటుంబాలకు పునరావాసం అవిస్తుంది

మందుల ధరల పెంపుకు అనుమతి యివ్వరాదని విజ్ఞప్తి

లోక్‌సభలో అన్నిపక్షాలచే

న్యూఢిల్లీ, డిసెంబరు 5

మందులధరలు యింకా పెంచటకుప్రభుత్వం అనుమతి యివ్వరాదని నేడు లోక్‌సభలో అన్ని పక్షాలు చెందిన సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత (దవ్యోల్బణ పరిస్థితుల్లో ప్రజలు యింకా యిబ్బందులకు గురికాబడతారని వారు తెలిపారు.

రేడియో

మంగళవారం డిసెంబరు 10
శక 1896 ... అగ్రహాయన 19

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (7140 కిలోహెర్జ్)

6.10 భక్తిరంజని, శ్యామల దండకం; 7.30 సంగీత సుధ: 7.45 చిత్రసీమ: జీవిత చక్రం, జీవన తరంగాలు, పాటకర్త మిశ్రమభాజ్లు; 11.45 ఉన్నత పాఠశాలలకు సాంఘికశాస్త్ర పాఠము 9 వ తరగతికి; 1.10 జయభేరి, తిరువతమ్మ కథ: తులసి, సోము: 2.10 ఉన్నత పాఠశాలలకు ఇంగ్లీష్ పాఠం 8 వ తరగతికి; 5.30 ఎమ్. వెంకటరావు: వీణ; 8.00 శ్రీపాద - సంగీత నాటిక, రచన: కోపల్లె శివరాం, సంగీతం: యమ్. చిత్తరంజన్; 8.30 సంగీత సుధ; 10.00 యమ్ వెంకటరావు: వీణ; 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోహెర్జ్)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం; రామకర్ణామృతం, హనుమాన్ చాలీసా: 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు); 7.30 భక్తి ఫిల్మ్ గేయాలు: శ్రీరామ భక్త హనుమాన్ శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం; 8.10 టి. సిహెచ్. కృష్ణమూర్తి: వయొలిన్; 11.45 ఉన్నత పాఠశాలలకు (హై. రిలే); 12.05 టి. సిహెచ్. కృష్ణమూర్తి: వయొలిన్; 1.20 లలిత సంగీతం: పి. కృష్ణమోహన్; 2.10 ఉన్నత పాఠశాలలకు (హై. రిలే); 7.45 యువవాణి: లలిత సంగీతం; 8.00 నాటిక (హై రిలే); 9.45 లలిత సంగీతం: పి. కృష్ణమోహన్; 10.00 రామ్ నారాయణ్ సారంగి; 10 30 ప్రసార సమాప్తి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ సామిల్లు డివిజను : రాజమండ్రి

మారుజాతి కలప వేలము

స్థలము	తేదీ, కాలము	పరుగుపనివరము పరిమాణము
గవర్నమెంటు టింబరు డిపో, రాజమండ్రి	19.12.74 గం 10.లు	సుమారు 900 ఘ॥ మీ మారుజాతి కలప జాతివారిగా మరియు లాట్లువారీగా
గవర్నమెంటు సామిల్లు రాజమండ్రి	2.12.74, 9.12.74 16.12.74, 23.12.74 మరియు 30.12.74 గం 9.లు	మారుజాతి కోత సైజులు ప్రతివారము సుమారు 200 ఘ॥ మీ లాట్లువారీగా
	18.12.74 గం. 11 లు	మారుజాతి కోత రుద్దు 125 ఘ॥ మీ 1 లాటుగా
	18.12.74 గం. 11 లు	26.12.74 నుండి 25.1.75 వరకు చిత్రి పొట్టు తీసుకొను హక్కు సుమారు రోజు 50, 60 ఇస్తాలు

ఇతర వివరములు, వివరములు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజను రాజమండ్రి-2 నుండి పొందవచ్చును.

(సం) సి. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి.
సామిల్లు డివిజను, రాజమండ్రి.

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డాయ్‌ఫోలటాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- జీవసంబంధమై, పాదరస రహితమై 'వలయము' నిల్వ ఉండే చర్య గలిగినది.
- విస్తృత-చర్య గలిగినది— 1005 పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది.
- దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
- విత్తనాలపై వేయవచ్చును. ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి:
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు

RALLIS TATA FISON PESTICIDES

రాల్లీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
21, రేవలిన్ స్ట్రీట్, బొంబాయి 400 00.

DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide.

UBM-3132 R TEL



మీరు చవిమాసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది

హనీబీ బ్రాందీ చవిచూడండి ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

ఏరికొని న ద్రాక్ష, భారతదేశపు ద్రాక్షతో బ్రాందీలలోని ఉత్కృష్టంగా దీన్ని తయారుచేయబడినది

హనీ బీ బ్రాంది

ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

మార్కెట్ చేయువారు హెర్బర్ట్ సన్స్ లిమిటెడ్
బాటిల్ చేయువారు మేక్‌డావెల్ డిస్టిలరీస్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటరీ ఇంక్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: ఎ. [illegible] బాధ్యుడు. [illegible] : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ. 520004 R. No. 1138/57